ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 27 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 295 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రేషన్ కార్డులపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన



## రాష్ట్రాల హక్కులను హరిస్తే

# సహించబోం



**హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)** :యూజీసీ నిబంధనలు మార్పు చేయాలని చూడటం రాజ్యాంగంపై దాడి చేసినట్లే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓపెన్ యూనివర్సిటీ కేవలం సర్టిఫికెట్ల కోసం మాత్రమే కాదని, సామాజిక బాధ్యత ఉందని ఆనాడు పీవీ నరసింహారావు ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు.

సమాజంలో సమస్యలకు ఇక్కడి నుంచే పరిష్కారం ప్రారంభం కావాలన్నారు. విద్యా హక్కును దూరం చేసే హక్కు పాలకులకు ఎవరూ ఇవ్వలేదని, నిర్లక్ష్యానికి గురవుతున్న విద్యావ్యవస్థను గాడిన పెట్టేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా%ౌ%తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా యూనివర్సిటీలను బలోపేతం చేసేందుకు వీసీలను నియమించామని రేవంత్ రెడ్డి అన్నారు.


వందేళ్ల తరువాత ఉస్మానియా యూనివర్సిటీకి దళిత సామాజిక వర్గానికి చెందిన విద్యావేత్తను వీసీగా నియమించామని చెప్పారు. యూనివర్సిటీల్లో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు చేపట్టాలని వీసీలను ఆదేశించినట్లు తెలిపారు. తెలంగాణ సమాజానికి చికిత్స అందించాల్సిన బాధ్యత యూనివర్సిటీ వీసీలపై ఉందని, పదేళ్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయమని చెప్పామని, అది అమలు చేసే బాధ్యత తాము తీసుకుంటామని చెప్పారు.

యూనివర్సిటీల ప్రైవేటీకరణ సరికాదుయూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన సరికాదని సీఎం అన్నారు. రాష్ట్రంలో యూనివర్సిటీల పునర్నిర్మించాలని చెప్పారు. దేశానికి పీవీ నర్సింహారావు, జైపాల్ రెడ్డి లాంటి వారిని అందించిన ఘనత యూనివర్సిటీలదే అని అన్నారు. పేదల వరకు సంక్షేమ ఫలాలు అందాలన్న

## ప్రతిపక్ష నేతకు ప్రజలు

# అక్కర్లేదా?

- -ఏడాదిలో ఎన్నడైనా అసెంబ్లీకొచ్చారా?
- -పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వాలనే సోయి కేసీఆర్, కేటీఆర్‌కు రాలేదు
- -పదవి లేకుండా సేవలో నా సోదరుడు
- -మేం ఇంటిల్లిపాదీ పదవులు తీసుకోలే
- -అర్ధరాత్రి నుంచే రైతు ఖాతాల్లో నగదు
- -మార్చి 31 దాకా 4 పథకాల నిరంతర అమలు: సీఎం రేవంత్‌రెడ్డి
- -నారాయణపేట జిల్లా చంద్రవంచలో సంక్షేమ పథకాల ప్రారంభం



**మహబూబ్‌నగర్, జనవరి 26 (అక్షరం న్యూస్)**
"అసెంబ్లీ లో ప్రజా సమస్యలను లేవనెత్తి.. వాటి పరిష్కారానికి మార్గం చూపాలి. కానీ, ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ 13 నెలలుగా ఒక్కనాడూ శాసనసభకు రాకుండా ప్రజలంటే అక్కర్లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు" అని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అధికారం లో ఉంటే చెలాయిస్తాం.. దానిని అడ్డుపెట్టుకుని కొల్లగొట్టడతామం టే ఎలా?

# బతుకులు ఛిద్రం..

- -పల్టీకొట్టిన భారీ కంటెయినర్ నేరుగా 2 ఆటోలపై పడ్డ
- -అందులోని ఉక్కు స్తంభాలు నలుగురి దుర్మరణం..
- -మరో నలుగురికి తీవ్రగాయాలు
- -వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఘటన
- -కంటెయినర్ డ్రైవర్ మద్యం మత్తు వల్లే..
- -మృతులంతా వలస జీవులు.. ఒకే కుటుంబ సభ్యులు

**వరంగల్, జనవరి 26 (అక్షరం న్యూస్)**
అది పద్దెనిమిది టైర్ల భారీ కంటెయినర్! పెద్ద పెద్ద ఉక్కు స్తంభాల లోడ్‌తో వెళుతోంది. డ్రైవింగ్ సీట్లో కూర్చున్నోడు పూటుగా మద్యం తాగి, ఆ మత్తులో నడుపుతున్నాడు! అతడి ఈ నిర్లక్ష్యమే ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమైంది! ఓ నిండు కుటుంబాన్ని ఛిద్రం చేసింది. మద్యం మత్తులో జోగుతున్న డ్రైవర్, కంటెయినర్‌పై నియంత్రణ కోల్పోవడంతో అది అదుపు తప్పి పల్టీకొట్టింది. ఆలోపు.. అందులోని ఉక్కు స్తంభాలు పక్కనుంచే వెళుతున్న రెండు ఆటోలపై పిడుగుల్లా పడ్డాయి. ఆ ఆటోల్లో ప్రయాణిస్తున్నవారు చీమల్లా నలిగిపోయారు. ప్రమాదంలో తండ్రి, ఇద్దరు



## హుస్సేన్ సాగర్‌లో

# భారీ అగ్ని ప్రమాదం..

### బోటు దగ్ధం

**హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)**
నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత పౌండేషన్ ఆధ్వర్యంలో భరతమాత మహా హారతి కార్యక్రమం ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బాణాసంచా పేలుళ్లలో అపశృతి సంభవించింది. హుస్సేన్ సాగర్‌లో రెండు పడవల్లో అగ్నిప్రమాదం జరిగింది. బాణసంచా పేలి రెండు పడవల్లో మంటలు



## రైతు భరోసా డబ్బులు పడేది

# అప్పుడే..



**హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)**
ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఇందులో భాగంగానే నారాయణ పేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో ఇవాళ(ఆదివారం) 4 పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీని

## ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా

# సంక్షేమం ఆగదు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



## కోట్లు ఖర్చు పెట్టి.. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన కేసీఆర్

సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



## జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



## అసహనానికి పరాకాష్ట కేటీఆర్

రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



# రాష్ట్రాల హక్కులను హరిస్తే సహించబోం

అంబేద్కర్ ఆశయంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.
యూజీసీ నిబంధనలు మార్చి రాష్ట్రాల పరిధి నుంచి యూనివర్సిటీలపై అధికారాలను తప్పించాలని కుట్రలు చేస్తున్నారని చెప్పారు. విశ్వవిద్యాలయాలపై ఆధిపత్యం చెలాయించాలనే ఆలోచన వెనక ఒక పెద్ద కుట్ర ఉందన్నారు. యూనివర్సిటీలపై ఆధిపత్యం కేంద్రం చేతుల్లోకి వెళితే కొంతమంది చేసే విషప్రచారానికి యూనివర్సిటీలు వేదికలు కాబోతున్నాయని అన్నారు.

రాష్ట్రాలపై సాంస్కృతిక దాడి చేయడమే

యూజీసీ నిబంధనలు మార్చాలనుకోవడం రాజ్యాంగంపై దాడి చేయడమే అని, అలాగే ఇది రాష్ట్రాలపై సాంస్కృతిక దాడి చేయడమే అని, ఇలాంటి చర్యలు మంచిది కాదని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇది అనవసర వివాదాలకు దారితీస్తోందని, రాష్ట్రాల అధికారాన్ని కేంద్రం గుంజుకోవడం తమపై దాడిగానే భావిస్తామన్నారు. తమ హక్కులను వదులుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.
యూజీసీ నిబంధనల మార్పు నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని కోరారు. రాష్ట్రాల అధికారాలను ఒక్కొక్కటిగా కేంద్రం తీసుకుంటూ వెళితే..రాష్ట్రాలు కేవలం పన్నుల వసూలు చేసే సంస్థలుగా మిగలాల్సి వస్తోందని, రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలగకుండా మేధావులు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

పద్మ అవార్డుల్లోనూ అన్యాయం

పద్మ అవార్డుల విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసింది సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమల రావు లాంటి వారిని గుర్తించకపోవడం దారుణమన్నారు. పద్మ అవార్డులపై ఈ వేదికగా మా అసంతృప్తిని కేంద్రానికి తెలియజేస్తున్నామని, ఈ విషయంపై త్వరలో ప్రధానికి లేఖ రాయనున్నట్లు చెప్పారు.

మమ్మల్ని అవమానిస్తారా

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం అంబేద్కర్ వర్సిటీ లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ . డిజిటల్ రిసోర్స్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణపై చర్చ జరగడం దురదృష్టకరమని, అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు ఇదని.. కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తూ.. ప్రభుత్వ రంగ విద్యను నిర్వీర్యం చేస్తున్నారని సీఎం విమర్శించారు. కేంద్రం నూతన యూజీసీ నిబంధనలు మార్చాలని, రాష్ట్రాల హక్కులు గుంజుకోవడం మంచిది కాదని అన్నారు. వీసీలను తమ పరిధిలోకి తీసుకోవాలని కేంద్రం కుట్ర చేసిందన్నారు. తాము వీసీల నియామకంతోనే సరిపెట్టుకోలేదని, వర్సిటీల్లో వీసీ ఖాళీల భర్తీకి ఆదేశించామని చెప్పారు. తెలంగాణ సమాజం తమకు మరో పదేళ్లు అవకాశమిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే పదేళ్లలో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని చెప్పారు.

కేంద్రం కుట్రలను అడ్డుకుంటాం

పద్మ అవార్డుల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని, వివక్ష కనిపించిందని, ప్రభుత్వం ప్రతిపాదించిన గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ పేర్లను కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ ప్రజలకు అవమానమని, 139 మందికి పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం.. తెలంగాణకు కనీసం 5 పురస్కారాలు కూడా రాలేదని ఆరోపించారు. పద్మ అవార్డుల విషయంలో ప్రధాని మోదీకి లేఖ రాస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నూతన యూజీసీ నిబంధనలపై పోరాడుతామని, రాష్ట్రాల హక్కులు గుంజుకోవడం మంచిది కాదని, కేంద్రం కుట్రలను అడ్డుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రిపబ్లిక్‌డే వేడుకలు

కాగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రిపబ్లిక్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్, మంత్రులు, డీజీపీ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పరేడ్ గ్రౌండ్‌లో అమరవీరులకు నివాళు లర్పించారు.

# ప్రతిపక్ష నేతకు ప్రజలు అక్కర్లేదా?

అని అన్నారు. గ్రామం సర్పంచి ఊర్లో ఉండకపోతేనే ఒప్పుకోరని, అలాంటిది ప్రధాన ప్రతిపక్ష నేతను ఏమనాలని ప్రశ్నించారు. ఆదివారం నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాల అమలుకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన సోదరుడికి ఏపదవి ఉందంటూ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారని, కానీ.. తాము వారిలాగా ఇంటిల్లిపాదీ పదవులు తీసుకోలేదని ఎద్దేవా చేశారు. తన సోదరుడు పదవులు లేకుండా ప్రజాసేవ చేస్తుంటే కళ్లలో నిప్పులు ఎందుకు పోసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను రాష్ట్రంలో తిరుగుతున్నప్పుడు నియోజకవర్గంలో తన సోదరుడు తి రుపతిరెడ్డి అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.
ఈ 13 నెలల్లో గ్రామాలకు అధికారులను, ఎమ్మెల్యేలను, చివరకు సీఎంను దగ్గర చేశామని చెప్పారు. గతంలో మాదిరిగా పని కావాలంటే ఫామ్‌హౌసకు వెళ్లే అలవాటు నుంచి ప్రజల వద్దకే అందరూ వెళ్లేలా విధానాన్ని మార్చామన్నారు. పామ్‌హౌసలలో ఉండి పాలన చేస్తామంటే ఇకపై కుదరదని హెచ్చరించారు. మేధావులుగా చెప్పుకొనే కేసీఆర్, కేటీఆర్‌లకు పదేళ్లుగా పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం లేకపోవడం విచారకరమన్నారు. భూమికి, విత్తనానికి ఎంత బలమైన బంధం ఉందో.. రైతుకు, కాంగ్రెసకు మధ్య అంతే బలమైన బంధం ఉందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 25.50 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. రైతు భరోసా పథకం కింద గతంలో ఉన్న రూ.10 వేలను రూ.12 వేలకు పెంచామని, ఆదివారం అర్ధరాత్రి నుంచే టకీ టకీమని రైతుల ఖాతాల్లో డబ్బు లు జమ అవుతాయని చెప్పారు. భూమిలేని పేదలకు కూడా మొదటి విడతగా జమ అవుతాయన్నారు. మార్చి 31 వరకు పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, చివరి అర్హుడి వరకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రేషన్ కార్డులు లేని వారందరికీ కార్డులు ఇస్తామని, బతకడానికి వలస పోయిన వారు కూడా వచ్చి కార్డులు తీసుకుంటే.. సన్నబియ్యం పంపిణీ ఇస్తామని చెప్పారు.

కొడంగల్ అభివృద్ధిపై కక్ష ఎందుకు?

దశాబ్దాలుగా కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని సీఎం రేవంత్ అన్నారు. తమకు ఇప్పుడు రాష్ట్రానికే ప్రాతినిధ్యం వహించే అవకాశం వచ్చినందున.. ఇక్కడ 40 వేల మందికి ఉపాధి దొ రుకుతుందనే ఉద్దేశంతో 1300 ఎకరాల భూమి సే కరించాలనుకున్నామని తెలిపారు. కానీ, భూసేకరణ కు వచ్చిన అధికారులపై దాడులు చేసి, రాళ్లతో కొట్టి, హత్య చేసేందుకు ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్ ప్రాంత ప్రజలు ఇంకా పేదరికంలోనే ఉండాలని కోరుకుంటున్నారా? అని నిలదీశారు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి పూర్తిచేయలేదని, నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ఊసే ఎత్తలేదని.. అప్పుడు ఎవరు అడ్డుపడ్డారని ప్ర శ్నించారు. ఇప్పుడు తాము ఆ పథకాలను పూర్తి చేయడానికి బాధ్యత తీసుకుంటుంటే.. కాళ్లలో కట్టె లు పెడుతున్నారని ఆరోపించారు. అందరి గొంతు, మాట, బాట ఒక్కటే అయితే ఎవరు అడ్డుపడినా.. తొక్కుకుంటూ వెళ్లి.. అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. దావోసలో నాలుగు రోజులు పర్యటిం చి.. అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చానని ఆయన చెప్పారు.

అమరవీరులకు సీఎం నివాళి

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా (టాసా) ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని ఆర్మీ పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమరవీరుల స్తూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అక్కడ ఉండే రికార్డులో తన సందేశాన్ని రాశారు. ఈ సందర్భంగా త్రివిధ దళాలకు చెందిన అధికారులు అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, మాజీ సైనికులు, త్రివిధ దళాల ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

:కాంగ్రెస్ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు

రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏళ్ల తరబడి ఎన్నో పథకాలను అన్నదాతల కోసం కాంగ్రెస్ అమలు చేసిందని అన్నారు. భూమికి, విత్తనానికి ఎలాంటి అనుబంధం ఉంటుందో.. అదే స్థాయిలో రైతుకు కాంగ్రెస్ పార్టీకి అంతంటి అనుబంధం ఉందని తెలిపారు. నేడు నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్రానికి కొడంగల్ నుంచి అంకితం చేస్తున్నామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లు .. రైతు భరోసా, రేషన్ కార్డులు మార్చ్ 31 దాకా రాష్ట్రంలోని ప్రతీ లబ్ధిదారుడికి అందజేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.
కొడంగల్‌కు న్యాయం జరగలేదు..

నారాయణపేట జిల్లా కోస్గి మండలం చంద్రవంచలో ఇవాళ(ఆదివారం) 4 పథకాలను సీఎం రేవంత్ ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులను సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇక్కడి నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ పథకాలను చంద్రవంచ నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2023 దాకా కొడంగల్‌కు జరగాల్సిన స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతో తాను సీఎం అయ్యానని.. తాను ఇప్పుడు సమయం కేటాయించ లేకపోయినా.. కొడంగల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

రుణమాఫీ చేశాం..

దేశమంతటా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారని గుర్తుచేశారు. రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచామన్నారు. ఏడాదికి ఎకరాకు రూ.12వేలు చొప్పున రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు. ఇవాళ ఆదివారం కాబట్టి రైతుభరోసా డబ్బులు జమకావు అని చెప్పారు. అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారని గుర్తుచేశారు.

గత ప్రభుత్వం రేషన్‌కార్డులు ఇవ్వలేదు

భూమిలేని పేదలను ఆదుకునేందుకు రైతుభరోసా తీసుకువచ్చామన్నారు. కూలీ పనిచేసే పేదలకు రైతుభరోసా కింద రూ.12 వేలు ఇస్తున్నామని అన్నారు. గత పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో గ్రామాల్లో ఎవరికైనా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వచ్చాయా? అని ప్రశ్నించారు. పేదలు ఇల్లు నిర్మించుకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామ సభల ద్వారా రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. గ్రామ సభల ద్వారా గ్రామాలకు అధికారులను పంపిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా కావాలంటే ఎవరైనా ఫాంహౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలోనే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోందని చెప్పారు.

నిరంతరం కృషి చేస్తాం..

"ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి. రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఇచ్చిన గ్యారంటీలను అమలుచేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డులు కోసం ఎదురుచూపులు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. రైతు భరోసాతో ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వానిది విడదీయరాని అనుబంధం. రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని మొదలుపెట్టింది కాంగ్రెస్సే. 2024 ఆగస్టు 15న రూ.21వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశాం. 25.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21వేల కోట్లు జమ. ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే 55,147 ఉద్యోగాలు ఇచ్చాం" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

కాళేశ్వరం మూడేళ్లకే కూలింది..

'ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేయలేదు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా.. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి. ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించినప్పుడు ఆ పదవి ఎందుకు. మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది. ప్రాజెక్టుల కోసం భూ సేకరణ చేస్తే ప్రజలను రెచ్చగొడుతున్నారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించా. మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరుడు ప్రజా సేవ చేస్తుంటే.. ఏం పదవి ఉందని అంటున్నారు. కేసీఆర్ కుటుంబం వల్లే మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదు. సోదరులు, బంధువులు అందరికీ పదవులు ఇస్తేనే.. మంచిదా? కుటుంబం అంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు. కేసీఆర్ తన కుటుంబానికి, బంధువులకు పదవులు ఇచ్చారు. కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారు. పేదలంతా ఎక్కడ ఉన్నా.. రేషన్‌కార్డు తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బతుకులు ఛిద్రం..

కుమార్తెలు, కుమారుడు.. ఇలా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆ ఇంటి పెద్ద భార్య, మరో కుమారుడు చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం... వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై మామునూరు పోలీసు పెట్రోలు బంకు వద్ద ఆదివారం ఉదయం సంభవించింది. రోడ్డంతా నెత్తురు.. ఛిద్రమైన శరీర భాగాలతో ఒళ్లు జలదరించేలా అక్కడ భీతావహంగా మారింది.

మృతులు, క్షతగాత్రులంతా మధ్యప్రదేశ్ నుం చి వచ్చిన వలస జీవులు.. వంట కోసం ఉపయోగించే కత్తిపీటలు, కత్తులు తయారు చేసి, అమ్ముకొని పొట్టపోసుకునే బడుగుజీవులు! మధ్యప్రదేశ్ భోపాల్‌లోని లలితానగర్ ప్రాం తానికి చెందిన లోపిట సంతోష్ చౌహాన్ (48).. భార్య చామా బాయి (40), కుమారు లు ముకేశ్ చౌహాన్, కన్నా చౌహాన్ (7), కూతుళ్లు ఆర్తి చౌహాన్ (20), కిరణ్ చౌహాన్ (12)తో కలిసి తొమ్మిదినెలల క్రితం వరంగల్ శివారులోని మామునూరుకొచ్చారు. ఆయన కుటుంబంతో పాటు భోపాల్ నుంచి మరో ఆరు కుటుంబా లు వలసొచ్చాయి. వీరంతా తాము తయారు చేస్తున్న వస్తువులను వరంగల్‌కు తీసుకెళ్లి అమ్ముతుంటారు. ఆదివారం సంతోష్ చౌహాన్, ఆయన కుటుంబసభ్యులం తా ఒకే ఆటోలో మామునూరు నుంచి వరంగల్‌కు బయలుదేరారు. ఇక కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతానికి చెందిన మరో ఆటో ఐనవోలు నుంచి వరంగల్ వైపు వెళుతోంది.

ఈ రెండు ఆటోలు మామునూరు పెట్రోలుబంకు వద్ద ఘోర ప్రమాదానికి గురయ్యాయి. విశాఖపట్టణం నుంచి వరంగల్ వైపు భారీ ఉక్కు స్తంభాల లోడుతో వెళుతున్న కంటెయినర్ అదుపు తప్పి పడిపోయింది. అందులోని స్తంభాలన్నీ నేరుగా రెండు ఆటోలపై పడ్డాయి. ఈ ఘటనలో సంతోష్, ఆర్తి, కిరణ్ అక్కడికక్కడే మృతిచెందారు. సంతోష్ భార్య చామాబాయి, కుమారులు కన్నా చౌహాన్, ముకేశ్‌తో పాటు మరో ఆటోలోని డ్రైవర్ రాపర్తి సాగర్ తీవ్రంగా గాయపడ్డారు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నా చౌహాన్ ప్రాణాలొదిలాడు. ఈ ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడ్డ వారిని తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని వరంగల్ కలెక్టర్, పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

పంపిస్తే మా ఊరెళ్లిపోతాం

మృతులు, క్షతగాత్రుల సంబంధీకుల రోదనలతో ఎంజీఎం ఆస్పత్రి వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. మిగతా రోగుల బంధువులు వారికి భోజనం అందించబోగా వారు తీసుకోలేదు. 'మేం ఎలా తినగలం? మా నోట్లోకి మంచినీళ్లు కూడా పోవడం లేదు. మా సొంతూరికి పంపిస్తే వెళ్లిపోతాం'అని చేతులు జోడిస్తూ విలపించారు. ఆస్పత్రి వద్ద మృతుల సంబంధీకులను మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఎంజీఎంలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ప్రైవేటు ఆస్పత్రికి తరలించి నట్లు అధికారులు పేర్కొన్నారు.

సత్వర వైద్యం అందించాలి: హరీశ్‌రావు

వరంగల్‌జిల్లా మామునూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు ఆదివారం ఎక్స్‌వేదికగా ఆయన తన సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి తక్షణ వైద్య్యసవలు అందించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని హరీషరావు కోరారు.

## జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)**

భారతదేశం 76వ గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా జరుపుకుంటోంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఢిల్లీ లోని విధి మార్గంలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో భారతదేశం తన శక్తిని, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శిస్తుంది. ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా భారతదేశం స్వాతంత్ర్య, రాజ్యాంగ నిర్మాణం, ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తుంది. ప్రతి సంవత్సరం ఈ రోజు జరిపే వేడుకలు దేశ భక్తికి, సమాజాన్ని ఐక్యంగా ఉంచే ప్రేరణగా మారాయి.

జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా జడ్జి బి ప్రతిమ

76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఆదివారం జిల్లా కోర్టు ఆవరణలో పోలీస్ కవాతులు స్వీకరింరించిన జిల్లా జడ్జి, మహాత్మా గాంధీ, డా. ఆర్ అంబేద్కర్ ల ఫోటోలకు పూల మాల వేసి అనంతరం జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీవీ రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి , జిల్లా అదనపు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్లు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్ రావు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయవాదులకు జిల్లా జడ్జి, అదనపు జిల్లా జడ్జిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

## హుస్సేన్ సాగర్‌లో భారీ అగ్ని ప్రమాదం..

వ్యాపించాయి బోట్ల దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే ప్రమాద సమయంలో పడవల్లో 15 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం నుంచి క్షేమంగా వారంతా బయటపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, బీజేపీ ఎంపీలు, ప్రముఖులు ఉన్నారు. ఏడేళ్లుగా భరతమాతకు హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బోట్లలో ఉన్న పలువురికి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# రేషన్ కార్డులపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

**ఖమ్మం, జనవరి 26 (అక్షరం న్యూస్)**

రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల సన్నబియ్యం ఇస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఆదివారం నాడు రఘునాథ పాలెం మండలం మల్లెపల్లిలో ప్రజా పాలన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలోనే కష్టాలు తీరుతాయని కాంగ్రెస్ పార్టీని గెలిపించారని చెప్పారు. 75 ఏళ్లు గణతంత్ర దినోత్సవం పూర్తయిన సందర్భంగా పవిత్రమైన ఈ రోజు నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించుకున్నామని అన్నారు. రైతు రుణమాఫీ రూ. 21 వేల కోట్లు మాఫీ చేశామన్నారు.
రైతు భరోసాలో ఎకరాకు రూ. 12 వేలు సాయం అందజేస్తున్నామని అన్నారు. అర్ధరాత్రి నుంచి రైతు అకౌంట్స్‌లో రైతు భరోసా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. గుడిసెలు లేకుండా పక్కా ఇళ్లు నిర్మిస్తున్నామన్నామని చెప్పుకొచ్చారు. సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు, రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు సాయం అందజేస్తామని తెలిపారు. లక్షన్నర లోపు ఆదాయం ఉన్న వారికి రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. మార్చి 31 నాటికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

కలెక్టర్ తినే సన్న బియ్యం పేదలు తినాలనేది సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు దక్కేలా పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. రూ. 40 వేల కోట్లు ఏడాదిలో రైతన్నల కోసం ఖర్చు చేసిన ఘనత రేవంత్ సర్కార్‌దేనని చెప్పారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్‌తో రఘునాథపాలెం మండలం ధనిక మండలంగా మారాలని అన్నారు. ఖమ్మం అర్బన్‌లో ఉండే రఘునాథపాలెంను మండలంగా తానే ఏర్పాటు చేశానని గుర్తుచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్య శ్యామలం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రైతు ఆత్మీయ భరోసా పథకం దేశంలో ఎక్కడా లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూమికి ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్నికల సమయంలో రేషన్ కార్డులు ఇచ్చారన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం యాభై శాతం మంది తినడం లేదని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తయ్యాక ప్రతీ ఒక్కరికీ ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తామని స్పష్టం చేశారు. భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో పండినంత పంట ఎక్కడ పండలేదన్నారు. పండిన ప్రతి గింజ తాము కొనుగోలు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు

# కోట్లు ఖర్చు పెట్టి.. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన కేసీఆర్

**ఖమ్మం, జనవరి 26 (అక్షరం న్యూస్)**

ఖమ్మం, జనవరి 26: గత పదేళ్లలో పేదలకు ఇళ్లు సైతం నిర్మించి ఇవ్వ లేదంటూ కేసీఆర్ ప్రభుత్వంపై సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ముదిగొండ మండలం ఖానాపురంలో 107 మందికి ఇళ్లు, 32 మందికి రేషన్ కార్డులను ఆయన అందజేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పేదల కోసం నాలుగు పథకాలు ప్రారంభించుకుంటున్నామన్నారు.
పేద వారికి పథకాలు అందజేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందని గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సైతం భర్తీ చేస్తున్నామని సోదాహరణగా వివరించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ను అభివృద్ధి చేసుకొందామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా సీఎం రేవంత్ రెడ్డి రూ. లక్ష 75 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకు వచ్చారని తెలిపారు.
రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని సైతం ప్రారంభించామన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు సైతం త్వరలోనే పూర్తికా నుందని చెప్పారు. కోట్లు ఖర్చు పెట్టి.. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కేసీఆర్ నిర్మించారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయితే రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తిప్పికొట్టారు.
నాలుగేళ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. పేదవారికి న్యాయం చేసేదే నిజమైన ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. నల్గొండ, ఖమ్మం జిల్లాలు వేర్వేరు కాదని.. అందుకు తనకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జీగా తనను నియమించారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు పథకాలు ఎలా అమలు చేశామో.. ప్రస్తుతం అలాగే అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది.. కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గుర్తు చేశారు.

# అసహనానికి పరాకాష్ట కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరు కారణంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జీర్ణం కావడం లేదని.. ఈ నేపథ్యంలో ఆయనకు ఈనో ప్యాకెట్లు పంపిస్తానని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిన అనంతరం రాష్ట్రంలో సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అసహనానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ పరాకాష్టగా మారారన్నారు. పథకాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుంటే.. అవి ఎందుకు అని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రశ్నించారని గుర్తు చేశారు. ఏ ఊరికి పోదామో నువ్వే డిసైడ్ చేయి.. ఒక్క లబ్దిదారుడికి అన్యాయం జరిగినా అడగాలంటూ కేటీఆర్‌కు మంత్రి పొన్నం సవాల్ విసిరారు.
ఇక రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ చిత్రాలు ఉండాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేయడంపై మంత్రి పొన్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఇందిరమ్మ పేరు పెడితే నగదు ఇవ్వారా? ఎలా ఇవ్వరో మేము చూస్తామన్నారు.

కేంద్ర మంత్రి బండికి వార్నింగ్..

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గురించి అవహేళగా మాట్లాడితే.. ఊరుకునేది లేదంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఇందిరాగాంధీని గతంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్.. అపర కాళీకా మాతతో పోల్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 10 నెలల కాలంలో.. జీఎస్టీ రూపంలో రూ. 37 వేల కోట్లు కేంద్రం వసూల్ చేసిందని.. మరి అందులో తెలంగాణకు కేంద్రం ఎంత ఇచ్చిందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు.

వీళ్లేమైనా దేశం కోసం ..

దీన్ దయాళ్ అంత్యోదయ, దీన్ దయాళ్ గృహ జ్యోతి వంటి పేర్లు.. ప్రభుత్వ పథకాలకు ఎందుకు పెట్టారని బీజేపీ నేతలను సూటిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. వీళ్లేమైనా దేశం కోసం ప్రాణ త్యాగం చేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని.. ఒక్క రూపాయి అయినా.. కేంద్రం నుంచి అదనంగా తీసుకు వచ్చారా? అని కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు పొన్నం ప్రభాకర్ చురకలంటించారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీని ఇంకొక్క మాటన్న భారతీయులు ఊరుకోరని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇంతకీ కేంద్ర మంత్రి ఏమన్నారంటే..?

కరీంనగర్ నగర మేయర్ సంతోష్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో వారంతా బీజేపీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం ఇచ్చే ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఒక్క ఇల్లు కూడా ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని.. ఈ నేపథ్యంలో రేషన్‌కార్డులపై ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. జనవరి 26వ తేదీన నుంచి ప్రభుత్వం మంజూరు చేసే కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధాని మోదీ ఫొటో కూడా పెట్టాల్సిందేనని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పైవిధంగా స్పందించారు.

# సంక్షేమ పథకాలు నిరంతరం ప్రక్రియ





## అర్హులైన అందరికీ సంక్షేమపథకాలు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 26 :**
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డి,జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబులు అన్నారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల్లో నాలుగైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజురైనా లబ్ధిదారులకు రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా అమలు చేయాలనే ఉద్దేశంతో మండలంలోని కన్నాయపల్లి గ్రామాన్ని ఎంపిక చేయగా ఆదివారం ఏర్పాటుచేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి,జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ముఖ్య అతిధులుగా హాజరై రైతు భరోసా పథకం కింద ఎంపికైన 526 మంది,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 20మంది, ఇందిరమ్మ ఇండ్ల ఫథకానికి 60మంది, కొత్త రేషన్ కార్డుల పథకం కింద 56 మంది లబ్ధిదా రులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయానికి యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకాన్ని అందిచడం జరిగింది అన్నారు. గుట్టలు లే అవుట్ స్థలాలు, నివాస యోగ్యమైన వాటికి రైతు భరోసా పథకం అర్హత లేదన్నారు. అందువల్ల ప్రజా ధనం వృధా కాకుండా ఉంటుందన్నారు. భూమి లేని ఉపాధికూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12వేల రూపా యలను రెండు దఫాలుగా అందించడం జరుగుతుంది తెలిపారు. ఎవరికైతే భూమి ఉండి పూర్తిగా ఇళ్ళు నిర్మించుకోలేని స్థితిలో ఉన్నారో అలాంటి నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఓ వరం లాంటిదన్నారు. త్వరలోనే ఎంపికైన లబ్ధిదారుల వద్దకు అధికారులు వచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు. ఎవరికైతే అర్హత ఉండి ఎంపిక కాలేదో వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సంక్షేమ పథకాల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ఇంకా ఎవరైనా అర్హత కల్గి పేరు రాని వారు ఎవరైనా ఉంటే ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవ కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని తెలియజేసారు. మిగిలిన గ్రామాలకు సైతం తేదీల వారీగా అధికారులు కేటాయించి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ మౌసిన్,మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మసాన్ పల్లి లింగాజీ,మినుముల వెంకట్ రెడ్డి, మేకల నరేందర్,నామాల బుచ్చయ్య,జనగామ మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్,మండల నాయకులు కొలిపాక మల్లేష్, లోనే శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 26 అక్షరం న్యూస్:
మండలంలో చిన్నారాతుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బందెల రాజశేఖర్ పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మనం దినపత్రిక ఈనెల 4న రోడ్డు ప్రమాదంలో స్కూటీపై వెళుతున్న క్రమంలో అదుపుతప్పి పడడంతో కుడికాలు తొలగించారు ఆదివారం పెద్దపల్లి జిల్లా తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు గుండెవేన స్వామి, బీఎస్పీ జిల్లా నాయకులు సాతూరి అనిల్, బొంకురి దుర్గయ్య,ఆరేపల్లి లక్ష్మణ్,గొట్టె రాజు,మల్లారపు రవీందర్, కాంపల్లి నంబయ్య, బోయిని రంజిత్ లు పరామర్శించారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 26 (అక్షరంన్యూస్)**
గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్(బన్ను) ఆధ్వర్యంలో రాయన్నపేట గ్రామం నందు లయన్స్ కంటి ఆసుపత్రి వైరా వారిచే ఉచిత క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపును గ్రామ పెద్దలు కర్నాటి రామకోటేశ్వరరావు స్వాతి దంపతులు ప్రారంభించారు. ఈ క్యాంపుకు సుమారు 120మంది పేషెంట్స్ కు స్క్రీనింగ్ చేయడం జరిగింది. అందులో 25 నుంచి 30 మందికి కేట్రాక్ట్ ఉందని గుర్తించి వారికి లయన్స్ కంటి హాస్పిటల్ నందుఆపరేషన్ చేస్తామని కంటి ఆసుపత్రి నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు వరలక్ష్మీ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ రవిచంద్ర కె. గోపి నాగేశ్వరావు చిన్నా మధు మరియు హాస్పిటల్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం.





## పోటెత్తిన భక్తజన సందోహం..

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 26 (అక్షరంన్యూస్)**
వైరాలోని శ్రీ సత్య సాయి వేద పాఠశాల నందు శ్రీ సనాతన భాగవత భక్త సమాజం సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించిన దేవత కళ్యాణ మహోత్సవములు ఆదివారంతో ముగిశాయి కళ్యాణ మహోత్సవంలో మూడవరోజు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు మూడు రోజులు కార్యక్రమాల్లో వేద పారాయణాలు త్యాగరాజు కీర్తనలు గో పూజలు సంగీత కచేరి హరికథలు నిర్వహించారు మూడు రోజుల దేవత కళ్యాణ మహోత్సవాల్లో దాదాపు 1,000 మంది దంపతులుచే కళ్యాణం నిర్వహించారు వేద పండితులు కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. శివ కళ్యాణం లో పండితులు తెలుపుతూ పవిత్రమైన పార్వతి కళ్యాణాన్ని భక్తితో చేసిన వాళ్ళకి అనేక శుభాలు కలుగుతాయని పుత్రులు లేని వాళ్ళకి సుగుణవంతులైన పుత్రులు జన్మిస్తారని పెళ్లి కాని స్త్రీపురుషులకు అన్యోన్యమైన అనుకూలమైన సహచరు లు లభిస్తారని లోకకళ్యాణం కోసమే శివ కళ్యాణం నిర్వహిస్తారని తెలిపారు.
శివ కళ్యాణం చేసినవారికి ఉత్తమ సంతానంతో వాళ్ల వంశం అభివృద్ధి జరుగుతుందని ఇందులో సందేహం లేదని అన్నారు. శివ కళ్యాణం చివరి రోజున స్థానిక శాసనసభ్యులు శ్రీ మాలోతు రామదాసు నాయక్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండితుల వేద వచనాలతో భక్తులు పులకించిపోయారని అన్నారు లోక కళ్యాణం కోసం దేవతామూర్తుల కళ్యాణాలు నిర్వహించటం శుభప్రదం అని అన్నారు అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ ప్రోగ్రాం కన్వీనర్ జంధ్యాల గౌరీనాథ్ శాస్త్రి సిహెచ్ శేష సత్య కుమార్ ఆర్ జె రత్నాకర్ కరెడ్ల సూర్యనారాయణ భూక్య వెంకన్న శ్రీరామ అచ్యుత్ సింధు ప్రసిద్ధ కన్నె దారి హనుమాయమ్మ కుటుంబ కేంద్రం అని జిల్లా సేవాదళ్ మహిళా సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )**
జనవరి 26 : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంతో పాటు,వివిధ గ్రామాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై దూదిమెట్ల నరేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, రూరల్ పోలీస్ స్టేషన్ లో వద్ద రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహ్మద్ మోసిన్, వ్యవసాయ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, వెలుగుకార్యాలయంలో ఏపీఎం సారయ్య జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకో వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్,అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందితో పాటు పోలీసులు పాల్గొన్నారు.

## ఉడుత శ్రీనివాస్ ని సన్మానించిన ఉపాధ్యాయులు..

### వెన్నంపల్లి ప్రాథమిక పాఠశాలకు విరాళం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 26 అక్షరం న్యూస్:**
మండలంలోని వెన్నంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు ,ఉపన్యాసాలు, పాటలు పాడారు పాఠశాల అభివృద్ధికి 10 వేల రూపాయలు విరాళంగా అందజేసిన ఉడుత శ్రీనివాస్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ , మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ,మాజి ఎంపీటీసీ జెట్టి దేవన్న , పాఠశాల ఉపాధ్యాయ బృందం సుహాసిని,మల్లికార్జున్,పల్లవి,సుమలతలు ఘనంగా సన్మానించారు అనంతరం అటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు

## విద్యార్థినులకు టీ షర్ట్ ల పంపిణీ



**హనుమకొండ/ భీమదేవరపల్లి/ జనవరి 26 (అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం స్పోర్ట్స్ టీ షర్ట్స్ లను పంపిణీ చేశారు. పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామానుజ స్వామి తన సొంత ఖర్చులతో సుమారు 50 మంది విద్యార్థినులకు టీ షర్ట్స్ అందించారు. ముల్కనూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి రాజమౌళి విద్యార్థినులకు క్యారం బోర్డు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా రామానుజ స్వామిని, రాజమౌళిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి అభినందించారు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

### కావేరి సీడ్స్ అధినేత గుండవరం భాస్కర్ రావు

### 76వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న గుండవరం

### గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 26(అక్షరం న్యూస్):**
విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కావేరి సీడ్స్ అధినేత గుండవరం భాస్కర్ రావు అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆవధానుల భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తాను పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. పిల్లలు ఆంగ్ల భాషలో చేసిన ఉపన్యాసాలను ఆయనకు ఆనందాన్నిచ్చాయని అన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు పలువురుని అలరించాయి. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు భాస్కరరావు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

### జాతీయ జండా ఆవిష్కరించిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 26 (అక్షరంన్యూస్)**
భారత దేశ గణతంత్ర 76 దినోత్సవ సందర్భంగా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అదేవిధంగా బ్రాహ్మణపల్లి అగ్రహారం నందు జాతీయ జెండాను ఆవిష్కరించారు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ
భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటాము. ప్రతి సంవత్సరం జనవరి 26 ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతాము. 1950 జనవరి 26 న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26 న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26 లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీల వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు బుర్ర రాజశేఖర్ మిట్టపల్లి నాగి పొదిలి హరినాథ్ మచ్చ బుజ్జి రాజశేఖర్ అధికారులు అనధికారులు పాల్గొన్నారు...



## ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ సీఈఓ కే.నరేందర్



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 26 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలం లోని . ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం శానగుండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలు అమలులో గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామంలోని లబ్ధిదారులందరికి మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేసిన మండలం ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈవో నరేందర్ గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులు 69, భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులు 40, ఇందిరమ్మ ఇండ్లు 201, రైతు భరోసా 620 మందికి మంజూరు పత్రాలు అందజేసినారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి నరేందర్ మాట్లాడుతూ. మంజూరు కానీ లబ్ధిదారులు మార్చి 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు అలాగే పథకాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతి, తాసిల్దార్ యాకన్న, ఏవో భాస్కర్, ఎంపీ ఓ ఎండి షబ్బీర్ పాషా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆల్ల సుమన్ రెడ్డి, ఎస్సై డి కొండ రమేష్, ఏ ఎస్ ఐ సుధాకర్. అంబాల కొమురయ్య ,సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గొప్పత్యాగధనులు పూలే అంబేద్కర్ లు,
# పూలే అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం,**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సమాజ హితం కోసం పనిచేసిన పూలే అంబేద్కర్ లు గొప్ప త్యాగధనులని గోదావరిఖని టీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో ఆదివారం చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా, పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం డిపో మేనేజర్ నాగభూషణం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ భారత దేశ ప్రజల బాగోగుల కోసం తమ కుటుంబాలను త్యాగం చేసిన గొప్ప మహెూన్నతులు మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు, బాబా సాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేలు ఈ సమాజం కోసం చేసిన సేవలు చిరాస్మరణీయమన్నారు, వారి ఆశయాలను కొనసాగించేందుకు పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప విషయం అన్నారు అన్ని వర్గాల ప్రజలు పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి,రాయమల్లు హైకోర్టు అడ్వకేట్, గొర్రె రమేష్ కార్మిక సంఘం నాయకులు తోట వేణు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల,కృష్ణయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్లు, ఆకునూరి బాలా అంకుష్, పోగుల రంగయ్య, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఎ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, బహుజన సమాజ్ పార్టీ రామగుండం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మారపల్లి,రవికుమార్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు గొర్రె నర్సింగరావు, కలువల రాజేష్, పెరిక రవి,, పుల్లూరి మహేందర్, బూడిద సంపత్, మేకల సురేష్, కలవల మహేందర్ కలువల శ్రీనివాస్, డాక్టర్ కొండ్ర దాస్, పెద్దల్లి రామస్వామి, తదితరులు పాల్గొన్నారు,

## మదర్సా లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మదర్స అన్వారుల్ ఉల్లూమ్ అబ్బాసియా లో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుమద ర్సా మస్జిద్ కమిటీల అధ్యక్షుడు మాజీ జె డ్పిటిసి షేక్ గయాజుద్దీన్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధు లను స్మరిస్తూ ఆ మహనీయులు చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు ఈ కా ర్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ సఖావత్ అలి అజహార్ ఖాద్రి మొహిద్దిన్ అహ్మద్ చాఊష్ వసీం రియాసథ్ అలీ సయ్యద్ ర ఫీఖుల్లా రయిస్ తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి మండల వ్యాప్తం గా ఆదివారం76వ గణతంత్ర దినోత్సవ వే డుకలను అధికారులు నాయకులు ఘనం గా నిర్వహించారు డీఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి ఏ శ్రీనివాసులు పతాకవిష్కరణ చేశారు ఆర్ డి ఓ కార్యాలయంలో ఆర్డిఓ మన్నే ప్రభాకర్ తహసిల్ కార్యాలయంలో తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ తో పా టు వివిధ కార్యాలయాలు పాఠశాలలో త్రి వర్ణ పతాకాన్ని ఎగురవేశారు

# వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి సహకరించిన తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు

## : వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

**వికారాబాద్,జనవరి 26, అక్షరం న్యూస్**



గత బిఆర్ఎస్ నాలుగేళ్ల సమయంలో కొందరి స్వార్థంతో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. నాడు రాజకీయాలు తప్ప అభివృద్ధికి సహకరించలేదు. ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో లితెలంగాణ శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌లి సహకారంతో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి రూ.80 కోట్లు మంజూరు అయ్యాయి అందుకు స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్కి ప్రత్యేక ధన్యవాదాలు అని లివికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్‌లి అన్నారు. నేటితో ఐదేళ్ల తన చైర్ పర్సన్ పదవి కాలం విజయవంతంగా పూర్తవుతున్న సందర్భంగా చైర్ పర్సన్ మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్న ఐదేళ్ల పాటు నాకు సహకరించి.. వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి సహకరించిన జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లకు, కో ఆప్షన్ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు ముఖ్యంగా వికారాబాద్ పట్టణ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు తీసుకున్న నెల రోజుల వ్యవధిలోనే కరోనా మహమ్మారి ప్రపంచాన్ని భయపెట్టింది. అలాంటి సమయంలో అందరూ ఇంటికే పరిమితం అయ్యారు. చాలామంది పేదలకు తినడానికి తిండి లేక, బయటకు రాలేక అనేక ఇబ్బందులు పడ్డారు. అలాంటి సమయంలో ప్రాణాలకు తెగించి చైర్ పర్సన్ గా నా బాధ్యతను నిర్వర్తించడం కోసం రెడ్ జోన్లకు సైతం వెళ్లి వారికి సహాయాన్ని అందించడం జరిగింది. ఆ క్షణాలు నా జీవితంలో మరువలేనివి. చేసిన సహాయానికి గుర్తుగా పట్టణ ప్రజలు అందరూ నన్ను అక్కున చేర్చుకొని, నేను ఎక్కడ కనిపించినా మా మున్సిపల్ చైర్ పర్సన్ అంటూ ఆప్యాయంగా పలకరించారు. అభివృద్ధితో పాటు వికారాబాద్ మున్సిపల్ ప్రజల నుండి ప్రశంసలు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ పాలనలో కొందరు నాయకులు తమ స్వార్థం కోసం రాజకీయాలు చేసి అనేక ఇబ్బందులకు గురి చేశారు. చైర్ పర్సన్ గా ప్రజలకు సేవ చేయాలని ఎంతో ఆశతో వచ్చిన నన్ను అనేక ఇబ్బందులకు గురి చేశారు. అట్టి సమస్యలను అధిగమించడానికి లితెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌లి సహకారం చాలా ఉంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రసాద్ కుమార్ . ఇచ్చిన మాట ప్రకారం తన మాట నిలబెట్టుకొని ఏడాది కాలంలోనే వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.80 కోట్ల నిధులు మంజూరు చేయించారు. లిస్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లి సహకారంతోనే రూ.119 కోట్లు నిధులతో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగింది. అలాగే వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నాకు పూర్తి సహకారం అందించిన మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పోరాడితేనే సమస్యలకు పరిష్కారం

**పతాకావిష్కరణ వేడుకల్లో పాల్గొన్న టీఆర్.వికే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : చారుగుండ్ల రమేష్**

**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ జనవరి.26/ అక్షరం న్యూస్:**



కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలు ఒక్క ట్రాటి పైకి రావాలని టీఆర్.వికే.ఎస్ రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్ పిలుపునిచ్చారు. కేటిపిఎస్ కాలని లోని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58 (టీఆర్.వికే.ఎస్) రికగ్నైజ్డ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ కార్యాలయం వద్ద వైటీపిఎస్ రీజినల్ అధ్యక్షుడు మల్లెల విరనారాయాణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చారుగుండ్ల రమేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీఆర్.వికే.ఏస్ అనునిత్యం పోరాటాలు చేయడమే కాకుండా, అనేక సమస్యల పరిష్కారం చేసి చూపెట్టిందని , ఇంకా అనేక సమస్యలు ఉన్నాయనీ వాటిని పరిష్కారం చేసే వరకు విశ్రమించమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేటీపిఎస్ కాంప్లెక్స్ లోని టీఆర్.వికే.ఎస్ రాష్ట్ర నాయకులు, జేన్కో నాయకులు, రెండు రీజియన్స్ నాయకులు, బ్రాంచ్ నాయకులు, ఆర్టిజన్ నాయకులు, బిటీపిఎస్ నాయకులు, వైటిపిఎస్ నాయకులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయపతాకాన్నిఆవిష్కరించినఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరంన్యూస్:**

76వ గణతంత్ర దినోత్సవా న్ని పురస్కరించుకొని ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలోఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్ర మంలో మున్సి పల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట రామిరెడ్డి మాజీ మునిసిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా తదితరులు కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రామగుండం నగరం మరింత అభివృద్ధి చెందుతుంది

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బి. ఆర్ . అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయి 76 సంవత్సరంలోకి అడుగుపెట్టి దేశంలో పటిష్టంగా అమలవుతుందని అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలు నెరవేర్చే విధంగా దేశాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదివారం జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది బాగా పని చేస్తున్నారని మరింత మెరుగైన సేవలు అందించి నగరాన్ని అభివృద్ధి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్వ చర్ల కృష్ణవేణి , జనగామ కవితా సరోజినీ , నగునూరి సుమలత , ఖాజా సనా , కుమ్మరి శ్రీనివాస్ , బాల రాజ్ కుమార్ , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాయలి%శీ%గు, ఇ ఇ రామన్ , ఎ సి పి శ్రీధర్ ప్రసాద్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ ఆంజనేయులు , సానిటరీ ఇన్స్పెక్టర్ లు సునీల్ రాథోడ్, కుమార స్వామి సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మౌనిక , నగర పాలక సంస్థ పలు విభాగాల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరం న్యూస్:**

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు ఆదివారం సా త్వలి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు ఈ సం దర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ జీవితా న్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాల ని అన్నారు దళితులకే కాక ఇతర వర్గాల వారికి కూడా రిజర్వేషన్లు తీసుకొచ్చి వారి అభివృద్ధికి పాటుపడ్డా రని కొనియాడారు అంబేద్కర్ చూపిన అభ్యుదయ అడుగు జాడల్లో నడిచి అందరూ చైతన్యవంతులు కావాలని దీనికి ముఖ్య ఆయుధం విద్య అ ని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్క ర్ యువజన సంఘం జిల్లా నాయకులు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జలంధర్ రె డ్డి ఇమ్రాన్ ఎరుకల సాయిలు సొసైటీ చైర్మ న్ ఏగుల నర్సింలు గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు

## 4 పథకాల మంజూరు పత్రాల పంపిణి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి26/అక్షరం న్యూస్:**

-మండల పరిధిలోఅయిజ మండలంలోని కుట్కనూర్ గ్రామంలో ఆదివారం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల మంజూరు పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో అయిజ తహశీల్దార్ జ్యోతి,అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి,ఎంపీడీవో వెంకటయ్య,ఏఓ జనార్దన్,ఇతర రెవెన్యూ,అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జి గోపాల్ రావు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరంన్యూస్:**

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి బా ర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జి గోపాల్ రావు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు ఈ సందర్భంగా న్యాయమూర్తి గౌండ్ల హారిక న్యాయవాదులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియే షన్ అధ్యక్షుడు నవీద్ పర్వేజ్ పద్మ పండరి సతీష్ కుమార్ దత్తయ్య నామ శ్రీకాంత్ నా గంసాయిబాబా తదితరులు పాల్గొన్నారు

# మాజీఎమ్మెల్యే జాజల సురేందర్ కు సన్మానం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరం న్యూస్:**

బిఆర్ఎస్ కౌన్సిలర్లు మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ ను ఆదివారం ఘనంగా సన్మానించారు ఎల్లారెడ్డి మునిసి పాలిటీ పాలక వర్గం పదవి కాలం నేటితో ముగియనున్న సందర్భంగా బిఆర్ఎస్ పా ర్టీ కౌన్సిలర్లు గా గెలిపించి ప్రజలకుసేవపట్ట ణ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే అవ కాశం కల్పించినందుకు కృతజ్ఞతగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ను పుష్ప గు చ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మా నించి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్య క్రమంలో శ్రవణ్ కుమార్ ( రాజు) ఇమ్రాన్ సాజిద్ ఎరుకల సాయిలు భంగారి రాము లు ఉన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అర్హత ఉన్న చివరి లబ్దిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు**
**446 కోట్ల 54 లక్షలతో 58 వేల 896 మంది రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి**
**ప్రాథమికంగా 13 వేల 638 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 12 వేల 705 నూతన రేషన్ కార్డులు జారీ**
**11 కోట్ల 29 లక్షల సబ్సిడితో 3 లక్షల 80 వేల గ్రాస్ సిలిండర్ లు సరఫరా 54 కోట్ల 93 లక్షల ఖర్చుతో లక్షా 30 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా**
**విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -26 అక్షరం న్యూస్**
ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నూతన రేషన్ కార్డుల జారి వంటి నాలుగు ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని, అర్హులైన చివరి లబ్ధి దారుడి వరకు ప్రతి సంక్షేమ పథకం అమల వుతుందని, ఎవరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని అన్నారు.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని బలంగా విశ్వసించే ప్రజా ప్రభుత్వం జిల్లాలో 58 వేల 896 మంది రైతులకు 446 కోట్ల 54 లక్షల రూపాయల మేర 2 లక్షల రుణ మాఫీ చేసిందని, 26 వేల 652 మంది రైతుల నుంచి 2 లక్షల 29 వేల క్వింటాళ్ల కు పైగా సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 85 కోట్ల 33 లక్షల రూపాయలు బోనస్ అందించిందని, భారీ వర్షల వల్ల దెబ్బతిన్న 108 ఎకరాల 36 గుంటల భూమి కి సంబంధించి రైతులకు 10 లక్షల 89 వేల పరిహారం అందించామని, కోటి 31 లక్షల రూపాయల సబ్సిడీ విడుదల చేసి జిల్లాలో 2866 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేశామని అన్నారు. గ్రామ సభల ద్వారా ప్రాథమికంగా 13 వేల 638 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు, 12 వేల 705 నిరుపేద కుటుంబాలను నూతన రేషన్ కార్డు జారీకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద మన జిల్లాలో మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని , ఇప్పటివరకు రెండు కోట్ల 40 లక్షలకు పైగా జీరో టికెట్లను జారీ చేశామని తెలిపారు . 11 కోట్ల 29 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం భరించి లబ్ధిదారులకు 3 లక్షల 80 వేల 717 సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేసిందని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 54 కోట్ల 93 లక్షల సబ్సిడినీ ప్రభుత్వం భరించి లక్ష 30 వేల 273 గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ఆరోగ్య శ్రీ క్రింద 17 వేల 750 మందికి 40 కోట్ల 50 లక్షల రూపాయల వైద్య సేవలు అందించామని అన్నారు.జిల్లా ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకొని వచ్చి కొత్తగా 122 కంటి శస్త్ర చికిత్సలు, 744 డెంటల్ చికిత్సలు, 603 ఆర్థోపెడిక్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించామని , మాతా శిశు ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసి 21 మంది పిల్లలకు గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించడం జరిగిందని, 20 పడకలతో పిల్లల కోసం ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేశామని, ప్రత్యేకంగా 5 ఫోటో థెరపీ యూనిట్లు, 5 వార్మర్లను ఏర్పాటు చేసి నవ జాత శిశువులలో వచ్చే ఆరోగ్య సమస్యలకు చికిత్స అందిస్తున్నామని , ఎంసిహెచ్ పెద్దపల్లిలో నార్మల్ స్కానింగ్ తో పాటు టిఫ్ఫా స్కానింగ్ సేవలను అందుబాటులో పెట్టామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 477 పాఠశాలల్లో 15 కోట్ల 54 లక్షల రూపాయలను ఖర్చు చేసి మౌళిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో డిఎస్సీ 2024 ను విజయవంతంగా నిర్వహించుకొని 78 మందికి నియామక పత్రాలు అందించామని అన్నారు.పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక బస్సు డిపో ను ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది. పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఓ ప్రాంగణంలోని భూమి ఆర్టిసి కు అప్పగించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో 610 కోట్ల వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ద్వారా ప్రజలకు మౌలిక వసతుల కల్పన దిశగా అనేక ప్రతిష్టాత్మకమైన పనులు చేపట్టామని అన్నారు. అమృత్ 2.0 క్రింద రామగుండం కార్పోరేషన్ పరిధిలో దాదాపు 312 కోట్లు ఖర్చు చేస్తూ సీవరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధుల క్రింద 144 కోట్లు ఖర్చు చేస్తు అవసరమైన సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్, మున్సిపల్ భవన నిర్మాణాలు మొదలగు అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. టి.జి- ఐపాస్ క్రింద ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత మన పెద్దపల్లి జిల్లాలో 317 కోట్ల 56 లక్షల పెట్టుబడితో 817 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే 62 వ్యాపారాలకు అనుమతులు ఇచ్చామని, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద జిల్లాలో కోటి 21 లక్షల సబ్సీడితో 28 యూనిట్లు స్థాపించడం జరిగిందని, టి-ఐడియా, ట ప్రైడ్ పెద్దపల్లిలో స్థాపించబడిన 33 సేవా , తయారీ రంగ పరిశ్రమలకు 36 కోట్ల 15 లక్షల సబ్సీడి మంజూరు చేశామని అన్నారు.

జిల్లా కలెక్టర్ ఉత్తమ విధులు నిర్వహించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. 116 కోట్ల 74 లక్షల రుణాలు పంపిణీ: గణతంత్ర దినోత్సవ సందర్భంగా చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య ద్వారా స్వశక్తి మహిళా సంఘాలకు 102 కోట్ల 11 లక్షల 50 వేల రూపాయలు, మెప్మా ద్వారా మరో 113 స్వశక్తి సంఘాలకు 14 కోట్ల 62 లక్షల 50 వేల బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. మంజుల, డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 26 అక్షరం న్యూస్:**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని వాసవి డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ జక్కుల కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను విద్యార్థులు అవగాహన చేసుకుని ప్రపంచంలోనే దేశాన్ని అగ్రగామిగా నిలపడానికి విద్యార్థులు అంకిత భావంతో తమ బాధ్యతలను నిర్వర్తించి దేశ సేవకు తోడ్పడాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జక్కుల కుమారస్వామి, వైస్ ప్రిన్సిపల్ మెరుగు కోమల, అధ్యాపకులు అరవింద్, శ్రీనివాస్ గౌడ్, మానస, సతీష్, కిరణ్, మేఘన, వెన్నెల, లావణ్య,రాజు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఏసిపి గజ్జి కృష్ణకు ప్రశంస పత్రం ....
## ఉత్తమ సేవలకు ఉత్తమ పత్రం



**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 26 అక్షరం న్యూస్**
విధి నిర్వహణలో ఉత్తమ సేవలకి పెద్దపల్లి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గజ్జి కృష్ణ యాదవ్ ప్రశంస పత్రాన్ని సాధించారు. పెద్దపల్లి ఏసిపి గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విధినిర్వహణలో తనదైన శైలిలో వ్యవహరిస్తూ శాంతి భద్రత పరిరక్షణలో ఉత్తమ సేవలు అందించిన గజ్జి కృష్ణ యాదవ్ కు ప్రభుత్వం ప్రశంస పత్రం అందించింది. గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష , డీ సీ పీ చేతన చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని పెద్దపల్లి ఏ సీ పీ గజ్జి కృష్ణ యాదవ్ ఆదివారం స్వీకరించారు. ఏసీపీకి ప్రశంస పత్రం రావడం పట్ల జిల్లా అధికారులు ప్రజాప్రతిని అభిమానులు శ్రేయోభిలాషులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్న
## అయిజ ఇంచార్జి ఎస్ఐ శ్రీనివాస్ రావు






**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోనిఅయిజ మండలం ఇంచార్జ్ ఎస్సై శ్రీనివాస్ రావు ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం ఆదివారం అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సై-కానిస్టేబుల్ కు కలెక్టర్ సంతోష్ కుమార్ మరియు జిల్లా ఎస్పీ, గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వాళ్ళ చేతుల మీదుగా ఎస్సై శ్రీనివాసరావు మరియు కానిస్టేబుల్ గోవింద్ కు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఎస్ఐ శ్రీనివాస్ రావు కు తోటి అధికాలకు,పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్న
## అయిజ తహశీల్దార్ జ్యోతి





**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోనిఅయిజ తహశీల్దార్ జ్యోతి ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం ఆదివారం అందుకున్నారు.జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అయిజ తహశీల్దార్ జ్యోతికలెక్టర్ సంతోష్ కుమార్ మరియు గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతులు మీదుగా అయిజ తహశీల్దార్ జ్యోతి మరియు ఉత్తమ సహాయకుడిగా మండల జూనియార్ అసిస్టెంట్ గోవిందు కు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అనంతరం అయిజ తహశీల్దార్ జ్యోతి కు తోటి అధికారులకు,పలువురుప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 26 అక్షరం న్యూస్:**
గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని గుడ్ షెఫర్డ్ పాఠశాలలోని చిన్నారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి పిల్లలు ఉపాధ్యాయులు గ్రామ వీధుల్లో ఊరేగుతూ నినాదాలతో దేశభక్తి గేయాలు పాడారు పిల్లల చేత వేయించిన మహనీయులు దేశ నాయకుల వేషధారణలు ప్రతి ఒక్కరి మదిలో దేశభక్తిని నింపాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్న
## అయిజ ఏఈఓ వ్యవసాయ విస్తరణ అధికారి యువరాజ్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి26/అక్షరం న్యూస్:**
-మండల పరిధిలోని ఏఈఓ ఎంపికైన అయిజ వ్యవసాయ విస్తరణ అధికారి యువరాజ్. ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం ఆదివారం అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఏఈఓ ఎంపికైన అయిజ వ్యవసాయ విస్తరణ అధికారి యువరాజ్ కలెక్టర్ సంతోష్ కుమార్ మరియు గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు చేతులు మీదుగా ఏఈఓ ఎంపికైన అయిజ వ్యవసాయ విస్తరణ అధికారి యువరాజ్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# 28 సైకిల్స్ పంపిణీ

**-ప్రముఖ పారిశ్రామికవేత్త మూలగుండం శివరామకృష్ణ స్వామి సౌజన్యంతో**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి26/అక్షరం న్యూస్:-**
అయిజ మండలం పరిధిలో సింధనూర్ గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింధనూర్ వాస్తవ్యులు ప్రముఖ పారిశ్రామికవేత్త మూలగుండం శివరామకృష్ణ స్వామి సౌజన్యంతో జడ్.పి,యచ్.యస్ సింధనూర్ లో ఉచిత 28 సైకిల్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం ఇతర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిసి విద్యార్థుల కొరకు మూలగుండం శివరామకృష్ణా స్వామి ఉచితంగా సైకిల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవిశంకర్ అడ్వకేట్,డాక్టర్ వెంకటేష్, జడ్,పి,యచ్,యస్ సింధనూర్ హెడ్ మాస్టర్ భద్రయ్య, విద్యాకమిటి కమిటీ చైర్మన్ గోవిందమ్మ,మాజీ సింధనూరు సర్పంచ్ తనయుడు ఎం నర్సింహులు,అధ్యాపకులు,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,యువకులు ఇతర గ్రామస్తుల సమక్ష్యములో విద్యార్థులకు ఉచితంగా సైకిల్స్ ఇవ్వడం జరిగింది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
## జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపాలిటీ మేనేజర్




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయులకు పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపాలిటీ మేనేజర్, అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్ల చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందజేత. అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ అధికారుల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో సహా కలిసి ఘనంగా భారతదేశ జాతీయ జెండా ఆవిష్కరణ చేసుకొని మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న,వైస్ చైర్మన్ నర్సింహులు మాట్లాడుతూసమరయోధులు ప్రాణ త్యాగాల ఫలితమే నేడు భారతదేశంలో గణతంత్ర దినోత్సవం సంతోషంగా జరుపుకుంటున్నామని ఆ మహనీయులను స్మరించుకుంటూ ఆ గొప్ప వ్యక్తులకు నివాళి అర్పిస్తూ వారు సాధించిన విజయాలను వారి ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కౌన్సిలర్స్ సీఎం సురేష్,షేక్షావలి,సువర్ణమ్మ, సర్ల పావని,జులేఖ బేగం,భాగ్యలక్ష్మి,అనిత, శ్రీరాములు, ఆంజనేయులు, చాకలి నరసింహులు, సువర్ణ, శశికళ,రాణెమ్మ,హుస్సేన్ బి, కో ఆప్షన్ మెంబర్స్, ప్రజాప్రతినిధులు,ఆర్పీలు,మున్సిపల్ అధికారులు,వారి సిబ్బంది,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన రామగుండం ఫెర్టిలైజర్స్ - కెమికల్ లిమిటెడ్



**ఆర్ ఆర్ ఎఫ్ సి ఎల్ ఉత్పత్తిలో 50% యూరియా తెలంగాణకే = సిజిఎం ఉదయ్ రాజన్న.**



**జ్యోతి నగర్ జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆర్ ఎఫ్ సి ఎల్ ఉత్పత్తిలో 50% యూరియా తెలంగాణాకు అందిస్తున్నామని ఆర్ ఎఫ్ సి ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజన్న అన్నారు. ఆదివారం రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్ లిమిటెడ్ ప్రాజెక్ట్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగుల భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా యాజమాన్యం పనిచేస్తుందన్నారు. కర్మాగారంలో ఉత్పత్తిలో 50% దేశంలోని ఇతర రాష్ట్రాలకు యూరియా అందించగా, తెలంగాణ రాష్ట్రంగానికి 50%యూరియా అందించడంతో తెలంగాణలో రైతాంగానికి యూరియా కొరత లేకుండా వ్యవసాయ అభివృద్ధికి జరుగుతుందన్నారు. అనంతరం చిన్నారులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజన్న, ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారానే సర్వ హక్కులు

**– సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**



**జ్యోతి నగర్ఎన్టిపిసి, జనవరి 26: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత రాజ్యాంగం ద్వారానే మనందరికీ సర్వహక్కులు లభించాయని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఆదివారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీలోని అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కుల, మత ,వర్గ, భేదం లేకుండా దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంతో జీవించాలని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి సార్వసత్తాక సార్వభౌమ సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యాంగంగా జరుపుకుంటున్నామని తెలిపారు. మన దేశంలో అంబేద్కర్ పుట్టకుంటే, గొప్ప రాజ్యాంగాన్ని అందించకుంటే పేదల బతుకుల్లో ఈ మాత్రమైనా వెలుగులు ఉండేవి కావని అన్నారు. స్వతంత్రానికి పూర్వం 200 ఏళ్లుగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లో భారతదేశం ఉందని, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనలో నిరంకుశత్వంతో నియంతృత్వంతో, స్వేచ్ఛ సమానత్వం లేక అనేక ఇబ్బందులు పడుతూ దేశ ప్రజలు బానిసలుగా బ్రతకాల్సిన పరిస్థితి ఉండేదని తెలిపారు.భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎంతోమంది మహనీయులు ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. అంతకంటే ముందు మనువాదమే రాజ్యాంగంగా చలామణి అయ్యిందని, బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియులకు తప్ప.. మిగిలిన కులాల, జాతుల ప్రజలకు ఎలాంటి హక్కులు ఉండేవి కావని అన్నారు. మనిషిని మనిషిగా కూడా గుర్తించలేదని, మహిళలు అయితే బానిసలకే బానిసలుగా బతికారని ,స్త్రీలకు నేడు ఆస్తి, విద్య, రిజర్వేషన్లు లభించాయంటే అవి పెరియార్, పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల త్యాగాల ఫలితమే అని తెలిపారు. భారతీయ మూలవాసులకు జీవించే హక్కుతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, అస్తిత్వం, ఆత్మగౌరవాలు దక్కాయంటే అది రాజ్యాంగం కల్పించిన వరం అని అన్నారు.. 1950 కంటే పూర్వం భూమ్మీద ఎవరికీ చట్టబద్ధమైన హక్కుల్లేవని, అలాంటిది రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించడం కారణంగానే ఈ మాత్రం గర్వంగా జీవిస్తున్నామని తెలిపారు..మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుతూడాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కు అలాగే ప్రజల పక్షాన పత్రికల్లో స్వేచ్ఛగా ప్రశ్నించే హక్కును సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం స్వీట్స్ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ అడ్వైజర్ ముక్క సుదర్శన్, ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాధారవేణి మధు, దుర్గం నరసయ్య జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, ఇందిరమ్మ కాలనీ మహిళా అధ్యక్షురాలు కవిత రెడ్డి, పీకే రామయ్య కాలనీ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 26 అక్షరం న్యూస్:**

మండలంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు దండి సాయి కుమార్, ఉపాధ్యక్షులు వొడ్నాల రాజేష్, సభ్యులు తాత సాయికిరణ్, కానిగంటి రాజ్ కుమార్, అల్లెం నిఖిల్, గాయంగి అజయ్ కుమార్, విజయగిరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు..

**మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 26 అక్షరం న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కొనియాడారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన నాలుగు పథకాలను స్పెషల్ ఆఫీసర్ డిసిఓ శ్రీ మాల ప్రారంభించారు. మండలంలోని అంకంపల్లి గ్రామం ఈ నాలుగు పథకాల ప్రారంభోత్సవానికి గ్రామ ఎంపికగా గ్రామంలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, పథకాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు సభలు నిర్వహించి,ప్రజాపాలన సర్వే లో సందర్భంగా వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి, జాబితా ఎంపిక చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వారు అన్నారు . జాబితాలో లేని వారి పేర్లను మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపాగోని సారయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కృషివల్లే ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మన ఎమ్మెల్యే రైతు బిడ్డ,కనుక రైతు కష్టాలు తెలిసినవాడు అని, ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందేదంగా కృషి చేస్తున్నారని తెలిపారు.నేరుగా ప్రజల నివసిస్తున్న గడపగడపకు తిరిగి, దరఖాస్తులు తీసుకొని లబ్ధిదారులు ఎంపిక చేయడం వారికీ



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పత్రాలు అందజేస్తున్నమని అన్నారు. ఆత్మీయ భరోసా కు ఎంపిక కాని ప్రజలు గ్రామీణ ఉపాధి హామీ కనీసం 20 రోజులు పని చేసి, వారు పథకాలు కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10 సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని, ప్రతిపక్ష నాయకుల్లో కొందరు వాట్సాప్ లలో, గ్రామ సభలలో కావల్సుకుని కొన్ని గొడవలు సృష్టిస్తున్నారని, అలాంటి వారిని నమ్మకండి, వారి ప్రభుత్వంలో రైతును దోపిడీ చేశారు తప్ప రైతును ఆదుకోలేదని, రైతును ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి పథకాలను ప్రతి నిరుపేదకు అందే విధంగా కృషి చేస్తుందని వారు తెలిపారు. గ్రామ సభల్లో, సమగ్ర సర్వేలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పథకాలు అందడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పటాకులు పేల్చి గ్రామ ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎండి వాకిల్,ఎంపీడీవో రామ్మోహన చారి, డిప్యూటీ ఎమ్మార్వో శంకర్ గౌడ్, ఆర్ఐ అజీమ్, ఏపీవో మంజుల, వ్యవసాయ అధికారి నాగర్జున, మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్ర రెడ్డి, అంకంపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ మొండయ్య, మాజీ సర్పంచ్ చిరంజీవి,కాంగ్రెస్ నాయకులు గాదరవైన సదయ్య, మాదాసు సతీష్, వైస్ చైర్మన్ రాయమల్లు, డైరెక్టర్లు, వివిధ శాఖ అధికారులు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన చిన్నారులకు ప్రత్యేక అభినందనలు







**అదనపు కలెక్టర్ డి.వేణు**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి– 26 అక్షరం న్యూస్**

సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులను అదనపు కలెక్టర్ డి.వేణు ప్రత్యేకంగా అభినందించరు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులు నిర్వహించిన ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని, ఈ ప్రదర్శనల కోసం కృషి చేసిన ప్రతి చిన్నారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సాంస్కృతిక సారధి కళాకారుల సైతం జైసభక్తి గేయాలను పాడే వీక్షకులలో ఉత్సాహం నింపారని అదనపు కలెక్టర్ అభినందించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన ఆట పాటలు , సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, గట్టెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దకాల్వల నోబల్ స్కూల్ విద్యార్థినులు దేశ భక్తి గేయాల మీద చేసిన ప్రదర్శనలు వీక్షకులను కట్టి పడేసాయి. హమ్ ఇండియా వాలే గేయం పై పెద్దపల్లి మహాత్మా జ్యోతి భా పూలె గురుకుల విద్యార్థినులు, రంగీలా గేయం పై పెద్దపల్లి గీతాంజలి పాఠశాల విద్యార్థినులు, ఇదే మన భారతం గేయం పై పెద్దపల్లి గాయత్రి స్కూల్ విద్యార్థినులు ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆసాంతం దేశ భక్తి గేయాలను పాడుతూ వీక్షకుల లో ఎప్పటికప్పుడు జోష్ నింపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు, సాంస్కృతిక సారధి కళాకారులకు అదనప కలెక్టర్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి దేశానికి వెన్నెముక..

# ఉద్యోగులు కార్మికులు ఎన్టిపిసి కి అండదండ....







**. సిజిఎం చందన కుమార్ సమంత**

**ఎన్టిపిసి లో ఘనంగా గణతంత్ర వేడుకలు**

**.జ్యోతి నగర్ జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి ఉద్యోగులు అధికారుల కృషితో రికార్డ్ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుపుతూ దక్షిణాది రాష్ట్రాలకు పంపిణీ చేస్తున్నామని రామగుండం ఎన్టిపిసి సిజిఎం చందన కుమార్ సమంత అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక పి టి ఎస్ కాలనీ మహాత్మా గాంధీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు, ఎన్ టి పి సి లోని ఉద్యోగులు సమిష్టిగా చేస్తున్న కృషి వల్ల ప్రతి ఏటా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అన్నారు , ఎన్ టి పి సి లో జరుపుతున్న వివిధ అభివృద్ధి పనులకు జాతీయస్థాయిలో అనేక అవార్డులను అందుకోవడం జరిగిందని అన్నారు, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉద్యోగులకు సూచించారు ,రామగుండం ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి తో పాటు పర్యావరణానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ పరిసర ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంచుతున్నామని అన్నారు, మియా వాకిలాంటివి ఏర్పాటు చేస్తూ అనేక రకాల చెట్లను పెంచి పచ్చదనాన్ని విరివిగా పెంచే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు, అదేవిధంగా సి ఎస్ ఆర్ నిధులతో ఎన్టిపిసి పరిసర ప్రాంతలు నిర్వాసిత గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు గ్రామాలలో స్వచ్ఛమైన తాగునీరు అందించడం, పలు గ్రామాలలో సోలార్ వీధిలైట్లను ఏర్పాటు చేశామని, నిర్వాసిత గ్రామాల ప్రభుత్వ పాఠశాలలోని అదనపు తరగతి గదులను నిర్మించి విద్యార్థులకు వసతులు కల్పించామని డిజిటల్ తరగతులను ఏర్పాటు చేశామని అన్నారు అదేవిధంగా నిరుద్యోగ యువత ఉపాధి కోసం సిపెట్ సంస్థ ద్వారా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి శిక్షణ అందిస్తున్నామని అన్నారు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీజీఎం సిఐఎస్ఎఫ్ జవాన్లతో గౌరవ వందనం స్వీకరించారు ఈ సందర్భంగా ఎన్ టి పి సి కి చెందిన కేంద్రీయ విద్యాలయ, సెయింట్ క్లెయర్ హై స్కూల్, సచ్ దేవా స్కూల్, జెడ్ పి హెచ్ హై స్కూల్ విద్యార్థులు దేశభక్తి గీతాలతో చేపట్టిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి, అనంతరం ఉత్తమ ఉద్యోగులను గుర్తించి బహుమతులు అందజేశారు.





# మోడీ పాలనలో మురుస్తున్న మువ్వన్నెల జెండా!!

## ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయేలా భారత్ ప్రగతి -సంస్కృతి, సాంప్రదాయాల కీర్తికి అగ్రరాజ్యాల సెల్యూట్

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో నెంబర్ 1గా నవభారత్ అభివృద్ధి

## భారతదేశం కోసం జీవించుదాం.... అమరుల ఆశయాలను పాటిద్దాం -రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతదేశ ప్రధాని, ప్రపంచం గర్వించదగిన నేత నరేంద్ర మోడీ పాలనలో మువ్వన్నెల జెండా మురుస్తున్నది అని సంతోషం వ్యక్తం చేశారు. రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి. ఈ మేరకు ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భ ంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో త్రివర్ణ పతాకం ఎగురవేసి ప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ...... గత 11 సంవత్సరాలుగా ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయేలా భారత్ ప్రగతి ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో నిలుస్తున్నది అని అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాల కీర్తికి అగ్రరాజ్యాలు సైతం నేడు సెల్యూట్ చేయడం శుభ పరిణామం అని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో నెంబర్ 1గా నవభారత్ అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. ప్రతి భారతీయుడు దేశం కోసం జీవించాలని అన్నారు. దేశ ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించాలని, స్వాతంత్రం కోసం పోరాటం చేసి అమరులుగా నిలిచిన స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి భారతీయుడు పాటించాలి అని తెలిపారు. రాబోవు తరాల భవిష్యత్తుకై భారత్ కీర్తి ప్రతిష్టలు అందనంత ఎత్తుకు ఎదిగేలా ప్రతి భారతీయుడు కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బల్మూరి అమరెందర్ రావ్,పిడుగు క్రిష్ణ,తడగొండ నర్సన్న,కోమల మహేష్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ ,గుండబోయిన భూమయ్య, మాజీ మండల అధ్యక్షులు బానాల స్వామి,మరియు నాయకులు తోట కుమార స్వామి అందె రాజ్ కుమార్ చారి,మచ్చ విశ్వాస్,పెండం సత్యనారాయణ,మాదరబోయిన రాకేష్,ఆకాశ్ గౌడ్, గందం అజయ్,దాసరి ఉషాల్, ఈదునూరి చిరంజీవి, జక్కుల ప్రవీణ్,గంగరాజు,గజ్జెల బాస్కర్,చిలువేరు కుమార్, బరిగలప్రసాద, ఎనగంటి రమేష్, దొంతుల భీమయ్య, రఘు ,శ్యామ్, అశోక్,దుర్గ దిలీప్,భాగ్ హుస్తాన్,అనగంటి సుమంత్,సాగర్,సింగారం శ్రీకాంత్,హర్ష,చింటు,కిరణ్,విజయ్,ఉరగొండ ౕర్ణ,జక్కుల పద్మ,దాసరి సుమలత తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణ గారికి పద్మభూషణ్ రావడం సముచితం

## -యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపత

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి, జనవరి26 :**



నటసింహం నందమూరి బాలకృష్ణ కి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించటం పట్ల యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి హర్షం వ్యక్తం చేసారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా సినీరంగం లోకి ప్రవేశించి, గత 50 సంవత్సరాలుగా 109 సినిమాలలో నటించి అశేష ప్రేక్షక లోకాన్ని తన నటనతో మెప్పించి, మైమరపించి హిందూపురం శాసనసభ్యులుగా మూడు సార్లు ఎన్నికైన నందమూరి బాలకృష్ణ గారికి కేంద్ర ప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారానికి ఎంపిక చేయటం ఏంతో ఆనందదాయకం అని అన్నారు. సినీరంగంతో పాటు, తన తల్లి పేరు మీద క్యాన్సర్ హాస్పిటల్ లో పేదవారికి ఉచితంగా వైద్యం చేయటం రోగుల బాగోగుల కోసం అహర్నిశలు పాటుపడటం గర్వించదగ్గ విషయం అన్నారు. నందమూరి బాలకృష్ణ గారు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎన్నో అవార్డులు సొంతం చేసుకోవాలని మనస్ఫూర్తిగా గా కోరుకుంటు శుభాకాంక్షలు తెలిపారు.

# వైరా లయన్స్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో రాయన్నపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం..





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరంన్యూస్)**

లయన్స్ క్లబ్, వైరా గ్రేట్ విజన్ క్లబ్, లయన్స్ కంటి ఆసుపత్రి ల వైద్య శిబిరానికి సహకరించిన కర్నాటి రామకోటేశ్వరరావు స్వాతి దంపతుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం నిర్వహించారు.బోనకల్ మండలం పరిధిలోని రాయన్నపేట గ్రామం నందు డాక్టర్ జి. రవిచంద్ర కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు.అనంతరం వైరా లైన్స్ క్లబ్ జీఎస్టీ కోఆర్డినేటర్, డాక్టర్" కంటి వైద్య నిపుణులు వుంద్రు శ్యాం బాబు మాట్లాడుతూ గ్రామాలో మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. శిబిరాన్ని విజయవంతం చేసిన స్థానికులను అభినందించారు. అదేవిధంగా కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి వైరా లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నందు కంటి ఆపరేషన్ చేస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ, జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యాంబాబు జోనల్ చైర్మన్ ఉంద్రు వరలక్ష్మి లకు ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆస్పత్రి సిబ్బంది.పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు





**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరంన్యూస్)**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని అట్టహాసంగా అవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోక ఆదినారాయణ, చిర్రా రవి మాట్లాడుతూ .... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం నేడు దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యత బద్దంగా అమలు జరుగుతుందని, అటువంటి మహనీయులు మరెందరు వారు చేసిన త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛ జీవులుగా ఉన్నామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే ఖమ్మం ప్రెస్ క్లబ్ ను సుందరంగా రూపుదిద్దుకోవడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తన సొంత ఖర్చులతో రంగులు వేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ రావు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , సీనియర్ జర్నలిస్ట్ రామ్ శెట్టి విజేత,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, నరేంద్ర, వెంకటకృష్ణ, అంతోటి శ్రీనివాస్, సంతోష్, హుస్సేన్, పులి శ్రీను, పానకాలరావు, వినోద్, ఈశ్వరి,ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, మందుల వెంకటేశ్వర్లు, రోజా, మోదుగు శ్రీధర్, తిరుపతిరావు, వెంకటరెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మస్జిద్ ఎ ఈబాదుర్రేహమాన్‌లో విజయవంతమైన రక్త దాన శిభిరం




**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ జనవరి.26/అక్షరం న్యూస్**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం పట్టణ బర్లిఫిట్ ఏరియాలోని మస్జిద్ ఎ ఈబాదుర్రేహమాన్ లో మెగా రక్త దాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున యువత పాల్గొని రక్త దానం చేశారు.ఈసందర్భంగా మస్జిద్ కమిటి సభ్యులు మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల రక్త దానం మిన్న అని, ఒకరి ప్రాణాన్ని కాపాడితే సమస్త జీవకోటి ప్రాణాన్ని కపడినట్టే అని దివ్య ఖుర్ఆన్ బోధనలు ఆదర్శమని, రక్త దానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విభిన్న ప్రతిభావంతులు సంఘం మాజీ అధ్యక్షుడు సతీష్ గుండపపునేని, ముఖిత్ జావిధ్, ఎస్.కే. ఇస్మాయిల్, ఇస్మాయిల్, జుబ్బు, బాలు , కమలాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు

## ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరంన్యూస్:**





అర్హులైన నిరుపేదలకు ప ట్టణంలో నూతనంగా నిర్మాణమైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే మదన్ మో హన్ ఆదివారం పంపిణీ చేశారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కా ర్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారుకాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోరుతుందని అర్హులైన ప్ర తి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తా మని తెలిపారు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథ కాలను ప్రారంభించిందని అర్హులైన ప్రతి ఒ క్కరికి పథకాలు అమలు అయ్యేలా కార్యాచరణ రూపొందించామని అన్నారు ఈ కా ర్యక్రమంలో ఆర్డిఓ మన్నే ప్రభాకర్ డి ఎస్ పి ఏ శ్రీనివాసులు తాసిల్దార్ అల్లం మహేం దర్ కుమార్ తదితరులుకాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు కురుమ సాయిబాబా పట్ట ణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాజీ ము నిసిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయ ణ మాజీ జడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ మాజీ ఎంపీటీసీ షేక్ సకావత్ అలీ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు డబు ల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపియస్

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీసు అధికారులతో కలిసి కమిషనరేట్







ఆవరణలో జమ్మి చెట్టు నాటిన సిపి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన జెండాను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...... మన రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ఈరోజు మనం స్వేచ్ఛ స్వాతంత్రాలతో అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రతి భారతీయుడి హృదయాల్లో ఈ రోజు ఒక ప్రత్యేకమైన దినం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన అతిపెద్ద భారత రాజ్యాంగం స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సౌభ్రాతృత్వం, దేశభక్తి ఆకాంక్షలను, న్యాయం, స్వేచ్ఛ సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలకు సజీవ నిదర్శనం. కులమత లింగ బేధాలు లేకుండా ప్రతి పౌరునికి సమాన హక్కులు అవకాశాలు ఉండేలాగా సమాజాన్ని నిర్దేశించిన రోజు అన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి, వారి త్యాగఫలం , ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మన రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో భారతదేశం అన్ని రంగాల్లో ఘనంగా ప్రగతి సాధించింది ఆర్థిక వృద్ధి, సాంకేతిక వృద్ధి, సామాజిక పురోగమన మనం చూస్తున్నాం అన్నారు. భారతదేశంలోని ఐక్యమత్యం మన దేశానికి బలమని భారతదేశంలోని సంస్కృతులు, భాషలు, సాంప్రదాయాలు, వస్త్రధారణ మనందరికీ గర్వకారణం అన్నారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి పౌరునికి చేరేలా చేయడం మన అందరి సమిష్టి బాధ్యత భారతదేశాన్ని అతి ముఖ్యమైన దేశంగా నిర్మించేందుకు కృషి చేద్దాం మన స్వేచ్ఛతో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరుల సమకూర్చడానికి కృషి చేయాలి. అంతర్జాతీయ సమాజంలో బాధ్యతమైన పౌరునిగా భారతదేశ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధిని ప్రోత్సహించడంలో ముందు ఉండాలి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మన సరిహద్దులను కాపాడే సైనికులకు, అన్నం పెట్టే రైతులకు, సాంకేతికంగా ముందుకు నడిపిస్తున్న శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు.పోలీసు విధి నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి సిపి గారు చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.అదేవిదంగాలిఉత్క్రిష్ట సేవ పతకం 2020 సంవత్సరంలో పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి చిలుకూరి వెంకటేశ్వర్లు ఏసిపి, ఎల్ లక్ష్మీనారాయణ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్, మంథని రాజేందర్ కానిస్టేబుల్, హోంగార్డులు ఎద్దునూరి రాధాకృష్ణ ముద్దారపు గిరీష్ కుమార్, సప్తపది కిష్టయ్య లులిఅతి ఉత్కృష్ట సేవా పతకంలి పొందిన హోంగార్డులు కనుకుంట్ల శివరాం, ఇటికల సమ్మయ్య, జూల ఓదెలు, కోత రాజేశం, మహమ్మద్ సాదిక్ అలీ,2024 సంవత్సరంలో అతి ఉత్కృష్ట సేవా పతకం పొందిన వి వెంకటేశ్వర్లు ఏఎస్ఐ ట్రాఫిక్ రామగుండం, డి రవీందర్రావు ఏఎస్ఐ పెద్దపల్లి. మరియు అతి ఉత్కృష్ట సేవా పథకం పొందిన టి శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ సిసిఆర్బి రామగుండం లకు సిపి గారు పతకాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏసీపీ చిలుకూరి వెంకరేశ్వర్లు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు, వివిధ ఇన్స్పెక్టర్ లు, ఏఓ శ్రీనివాస్ , సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ, ఆర్ ఎస్ఐ లు, వివిధ వింగ్స్ సిబ్బంది, సీపీఓ సిబ్బంది, సిఎఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడిచినప్పటికీ పేదల జీవితాలలో మార్పు రాకపోవడం దురదృష్టకరం ...

### గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరంన్యూస్)

స్వాతంత్రం కోసం ఎందరో తమ ధనమాన ప్రాణాన్ని సైతం లెక్కచేయక పోరాటం చేసి అమరవీరులు అయ్యారని, స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాల సుదీర్ఘకాలం అయినప్పటికీ నేటి వరకు పేదలకు కనీస అవసరాలైన కూడు గూడు గుడ్డ అందలేదని, వారి జీవితాలలో ఎలాంటి మార్పు రాకపోవడం దురదృష్టకరమని కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వ్యాఖ్యానించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బండిపాడు కాలనీ పాఠశాలలో, అంబేద్కర్ సెంటర్లో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాడు కులాలు మతాలు, ప్రాంతాలు అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, కేవలం ఓట్ల కోసమే పథకాలు ప్రకటించి తర్వాత మరిచిపోతున్నారని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఇచ్చిన మాటకు కట్టుబడి కేవలం ఒక సంవత్సరం కాలంలోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, ఈ గ్రామంలోనే చూసుకుంటే పేదలకు ఇందిరమ్మ హయాంలో వచ్చిన ఇండ్లు, తర్వాత కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన ఇండ్లు, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేద ప్రజలకు ఇండ్లు వస్తున్నాయని, పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఒక్క హామీని నెరవేర్చలేదని, స్విస్ బ్యాంకులో దాచుకున్న రాజకీయ నాయకుల డబ్బులను మన దేశానికి తెప్పిస్తానని, ప్రతి ఒక మహిళ అకౌంట్లో నగదు ఇచ్చిన హామీ జమ చేస్తానని, చెప్పి డొంకతిరుగుడు సమాధానం చెబుతున్నారని, కేవలం మతాన్ని అడ్డం పెట్టుకుని మాత్రమే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈనాటి సోషల్ మీడియా ను మంచి విజ్ఞానానికి ఉపయోగించుకోవాలని విద్యార్థులకు యువకులకు సూచించారు.మన పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భారతదేశ స్వాతంత్ర్యం గురించి, నాటి నాయకుల గురించి, వారి త్యాగాల గురించి తరచూ బోధించి దేశభక్తిని పెంచాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకపోతుల మహేష్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య,బండి ఉపేందర్, మోదుగు రాము, గుండ్ల వెంకటరత్నం, మోదుగు ఆనందరావు, గుండ్ల మన్మధరావు సాంబశివరావు, తురక బిక్షం రాయల నాగ శంకర్, మొగిలి శ్రీను, బాదావత్ నాగరాజు, బానోత్ వీరనాగులు, దాసరి వెంకన్న శీలపాక ఉపేందర్ మంద కోటేశ్వరరావు, మంద రవి,మోదుగు శ్రీను ఉపాధ్యాయులు, విద్యార్థులు మహిళలు మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి భాధ్యత గుండాల కృష్ణ...




యస్.బి.ఐ.టి.లో ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు..

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరంన్యూస్)

పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించినప్పటికీ మనకంటూ ఒక రాజ్యాంగాన్ని నిర్మించుకొని అమలు పరుచుకోవడానికి కొంత సమయాన్ని తీసుకొని ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచించగలిగామని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాజ్యాంగం మనకు హక్కులతో పాటు భాధ్యతలను గుర్తుచేస్తుందని తదనుగుణంగా ప్రతి పౌరుడు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తూ తన భాధ్యతను గుర్తెరగాలని వారు సూచించారు. ఆదివారం స్థానిక కళాశాల ఆవరణలో 76వ గణతంత్ర వేడుకలను విద్యార్థులు, అధ్యాపకుల మధ్య ఘనంగా నిర్వహించారు.తెలంగాణా రాష్ట్ర సాధనలో ప్రజలు పోరాటంతో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగానే ఏర్పడిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి తెలిపారు. సాధించిన రాజ్యాంగాన్ని అమలు పరచడంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.భవిష్యత్తు తరాలు చదువులతో పాటు రాజ్యాంగం పై అవగాహన కలిగిఉండాలని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్నప్పటికి భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడటానికి రాజ్యాంగమే కీలకమని. ప్రతి పథకం గ్రామ స్థాయి వరకు అమలు పరచటానికి నిర్దిష్ట వ్యవస్తను రాజ్యాంగం కల్పించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో.. ఘనంగా గణతంత్ర వేడుకలు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరంన్యూస్)

ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రాయల నాగేశ్వరరావు ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత స్ఫూర్తితో.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తో%శీ%దని తెలిపారు. గణతంత్ర దినోత్సవ శుభదినాన్ని పురస్కరించుకొని.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కాంగ్రెస్ జిల్లా నేత సాదు రమేష్ రెడ్డి, పార్టీ నగర అధ్యక్షులు ఎండీ.జావెద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జింజిరాల రాజేష్, చేగొమ్మ కిషన్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మహ్మద్ రఫీదా బేగం, మిక్కిలినేని మంజుల, కొప్పెర ఉపేందర్, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, వడ్డే బోయిన నరసింహారావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, కాంగ్రెస్ యువజన నేత సంతోష్ కుమార్, అజ్మీర అశోక్ నాయక్, గురుమూర్తి, మాజీద్, మియా భాయ్, షేక్ సమీరా, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, నాయకులు బోడా శ్రావణ్ కుమార్, శ్రీలక్ష్మి రెడ్డి, ప్రతిభా రెడ్డి, చల్లా కృష్ణారెడ్డి, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, ఒంటికొమ్ము శ్రీనివాస రెడ్డి, బొజెడ్ల రవి కుమార్, విప్లవ్ కుమార్, ఎయిర్ టెల్ నరసింహారావు, రామిరెడ్డి, కరాటే వేణు, ఏనుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నార్సింగి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోపాల విజయలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎందరో సమరయోధుల త్యాగ ఫలితమే నేటి మన గణతంత్ర దినోత్సవ సంబరాలు అన్నారు. గణతంత్ర దినోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరేందర్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, ఉషారాణి, బి.యదమ్మ, డి.రేఖ, అరికె దుర్గేష్, శివా రెడ్డి, జి.అరుణ జ్యోతి, కె.లక్ష్మి ప్రవల్లిక, గోపాల సునిత, వల్కే విజేత, లంకల పద్మ, జి. వెంకటేష్ యాదవ్, మేనేజర్ యోగేష్, డీఈ నరేష్ కుమార్, ఏఈ శ్రీనివాస్, అకౌంటెంట్ కృష్ణయ్య, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



అన్నారుగూడెం, బాలపేట గ్రామపంచాయతీ కార్యాలయాలలో

జాతీయ జెండా ఎగరవేసిన సెక్రటరీ వెంకటేశ్వర్లు..

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 26 (అక్షరంన్యూస్)

ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అన్నారుగూడెం బాలాపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ... భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జనవరి 26ను జరుపుకుంటారు. మొదట భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించడం జరిగిందని గుర్తు చేశారు. అంతేకాకుండా భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఎంతో రుణపడి ఉండాలని గుర్తు చేశారు.తదనంతరం మిఠాయిలు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, గోవింద శీను (ట్రాక్టర్ ), గుమ్మవలరాజు, ఎల్లం వెంకటయ్య, మారెళ్ళ కోటేశ్వరరావు కోసూరు వెంకటేశ్వరరావు కె.వి, తాళ్లగస్టీన్, గొడ్ల కృష్ణ, కందుల నారాయణ, రామారావు, గౌడ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, యువ నాయకులు గోగుల రాఘవ, రాములు, పంచాయతీ గుమస్తా రమేష్, అంగనవాడి టీచర్లు ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, భవాని, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్,గ్రామ ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందించిన జితేందర్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని క్రీడా పోటీలను మణికొండ నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రీడాకారులకు బహుమతులు అందజేయడానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఒలంపిక్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నప్పటినుంచి క్రీడాలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని వివరించారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు అందించారు.

## రాష్ట్ర పోలీస్ అకాడమీ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్ అభిలాష బీస్ట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ డైరెక్టర్ ఇండక్షన్ నర్మదా, హెడ్ కానిస్టేబుళ్లు ఏసుబాబు, నిజాముద్దీన్ లకు అకాడమీ డైరెక్టర్ సేవా పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ డైరెక్టర్ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్లు నర్మదా, సునీత, మోహన్, వెంకటేశ్వర్లు, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు, డిఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి కౌన్సిల్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కౌన్సిల్ పదవీకాలం ముగియడంతో కార్పొరేటర్లకు, కోఆప్షన్ సభ్యులకు వీడ్కోలు, అభినందన సభను ఏర్పాటు చేశారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు అధికారులు సిబ్బంది కలిసి అల్పాహార విందు నిర్వహించారు.

## మైలార్దేవ్పల్లి డివిజన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ :

మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక నగర్ బస్తీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీంతోపాటు కాటేదాన్ శర్మ టెంట్ హౌస్ సమీపంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అతావుల్లా, సనావుల్లా, ఫజల్ అలీతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు..



పథకాల కొనసాగింపు నిరంతర ప్రక్రియ..

మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరంన్యూస్)

పాలేరు : పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ , తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని నేలకొండపల్లి మండలంలో కొంగర గ్రామాన్ని , ఖమ్మం రూరల్ లో ఆరెంపుల గ్రామాన్ని, తిరుమలాయపాలెంలో ఏలువారి గూడెం గ్రామాన్ని, కూసుమంచిలో ధర్మ తండా గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నేలకొండపల్లి , ఖమ్మం రూరల్ మండలాల్లో నాలుగు పథకాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని ఆయన చెప్పారు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించుకుంటున్నామని పేర్కొన్నారు. లిస్టులో పేరు రాలేదని అభద్రతకు గురి కావద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# సంపదను సృష్టించి ప్రతి పైసా పేదలకు పంచుతాం....

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన
- శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- 4 పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి 45 వేల కోట్లు ఖర్చు.
- చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుంది.
- కొణిజర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ.
- గ్రామసభలో పాల్గొన్న డిప్యూటీ సి.ఎం



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 26 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో సంపదను సృష్టించి నిరుపేదలకు పంచడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం కొణిజెర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని తయారు చేసుకుని నేడు అమలు చేసుకున్న పవిత్రమైన రోజు అని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంటూ ప్రపంచంతో పోటీ పడేలా ఎదిగేందుకు మన రాజ్యాంగం బలమైన పునాదులు వేసిందని అన్నారు.

మన విధులు, జీవన విధానం, మనకు ఉన్న హక్కులు, సమాన అవకాశాలు కల్పిస్తూ బావ స్వేచ్ఛకు సంపూర్ణ హక్కు కలిగిస్తూ భారత రాజ్యాంగం అమలు చేసుకున్నా మని, ఇది మన జీవన విధానమని అన్నారు.

పరమ పవిత్రమైన ఈ రోజు 4 నూతన పథకాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నాలుగు పథకాల క్రింద సంవత్సరానికి ప్రజలకు 45 వేల కోట్లు అందించడం జరుగుతుందని అన్నారు. సాచురేషన్ పద్ధతిలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గతంలో పాలకులు రైతు కూలీలు, పేదలకు ఇండ్ల గురించి ఆలోచన చేయలేదని అన్నారు. నేడు భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ఇండ్లు లేని చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం క్రింద సంపద సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యమని అన్నారు. నాలుగు గోడల మధ్య లబ్ధిదారుల వివరాలు తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా ప్రజల మధ్యలో లబ్ధిదారులను ఎంపిక చేసామని అన్నారు.

గ్రామసభలలో ప్రాథమిక జాబితాలో పేర్లు రాని వారి దగ్గర దరఖాస్తులు తీసుకుని, వాటిని కూడా విచారించి అర్హత ఉంటే పథకాలు అమలు చేస్తామని అన్నారు. పథకాల అమలు పట్ల కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలని, చివరి లబ్ధిదారుడు వరకు పథకాలు చేరతాయని అన్నారు.

జనవరి 26న ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సాచురేషన్ పద్ధతిలో పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. నేడు మంజూరు పత్రం ఇచ్చిన ప్రతి రైతుకు, రైతు కూలీ బ్యాంకు ఖాతాలో సోమవారం నిధులు జమ అవుతాయని అన్నారు.

గత పాలకులు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని, తమ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేసి చూపించామని, సన్న రకం వడ్లకు 500 బోనస్ ఇచ్చామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసామని అన్నారు.

మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు పూర్తి సహకారం అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు ప్రణాళికలు తయారు చేశామని, ప్రభుత్వంలో అవకాశమున్న ప్రతిచోట మహిళలకు ఆదాయం లభించేలా చర్యలు చేపట్టామని అన్నారు.త్వరలోనే రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నరకం బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. గతంలో ఉన్న రైతుబంధు బకాయిలు కూడా ప్రజా ప్రభుత్వమే చెల్లించిందని, రైతులకు ఉచిత విద్యుత్ క్రింద విద్యుత్ సంస్థలకు 12 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని అన్నారు. ప్రజా సంపదకు కస్టోడియన్ గా ఉంటూ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం మాత్రమే దానినీ వినియోగిస్తామని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరిందని, 586 కోట్లతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని, 138 కోట్ల రూపాయలు రైతులకు బోనస్ చెల్లించామని అన్నారు. భూసార పరీక్షల దగ్గర నుంచి ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకుంటూ రైతు ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామని, కూర గాయల, ఆయిల్ పామ్ సాగు పెంపుకు కృషి చేస్తున్నామని అన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పించా మని అన్నారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం మన జిల్లాలో విజయవంతంగా అమలు చేశామని అన్నారు. ప్రజలలో ఉన్న డిమాండ్ మేరకు నూతనంగా నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకం చివరి లబ్ధిదారుడు వరకు పథకాలు చేరే వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామసభలలో చర్చించి పారదర్శకంగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ,లి గత ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అతలాకుతులం చేసినప్పటికీ ఆర్థిక పరిస్థితులను బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ఇప్పుడు పథకాలు రాని వారు ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదని, దరఖాస్తు చేసుకుంటే విచారించి అర్హత ఉంటే తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు.

వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి గుర్తించి గ్రామంలో గ్రామసభ ద్వారా ఆమోదించుకొని రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులను ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, అర్హులకు పథకాల వర్తింపు నిరంత రాయంగా కొనసాగుతుందని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 21 వేల కోట్లతో 25 లక్షల రైతులకు రుణమాఫీ పూర్తి...

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- ముదిగొండ మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరంన్యూస్)

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ క్రమ పద్ధతిలో అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

ఆదివారం మంత్రి, ముదిగొండ మండలం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట లతో కలిసి పాల్గొన్నారు.గ్రామంలోని వివిధ పథకాల లబ్ధిదారులతో

మంత్రి నేరుగా మాట్లాడుతూ వారికి వచ్చే లబ్ధి వివరాలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు

పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేలు సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 13 నెలల నుంచి మాత్రమే ప్రజలు కొంతమేర సంతోషంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం రాగానే 21 వేల కోట్ల రైతుల రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, యువత కోసం ప్రభుత్వం ఖాళీల భర్తీ, నైపుణ్యత అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు. ఖానాపూర్ వంటి చిన్న గ్రామంలో నూతనంగా 107 ఇందిరమ్మ ఇండ్లు, 32 నూతన రేషన్ కార్డులు, 144 మంది రైతులకు రైతు భరోసా, 35 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రతి మనిషికి 6 కిలోలు ఉచితంగా సరఫరా చేస్తామని అన్నారు.

కిరాయి ఇండ్లలో ఉంటున్న పేదల ఇబ్బందులను తొలగించేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉపయోగపడుతుందని, 4 దశలలో 5 లక్షల సహాయం వస్తుందని, ఈ డబ్బును సరిగ్గా వినియోగిస్తూ మంచి ఇండ్లు కట్టుకోవాలని, ఇంటి నిర్మాణంలో అవసరమైన సలహాలు, సూచనలు ప్రభుత్వ అధికారులు, ఇంజనీర్లు అందిస్తారని మంత్రి తెలిపారు. గతంలో వైయస్సార్ హాయంలో పూర్తి స్థాయిలో పేదలకు ఇల్లు నిర్మించామని, నేడు అదే తీరులో గ్రామాలలో ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు.

రైతు భరోసా నిధులు అందిస్తున్నామని, రేపటి నుంచి నిధులు బ్యాంకులు పడ్తాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి 15000 పెట్టుబడి సహాయం అందిస్తామని అన్నారు. పెండింగ్ రుణమాఫీ సైతం త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. పేదలు ఆకలితో ఉండవద్దని చెప్పి సోనియాగాంధీ మార్గదర్శకత్వంలో స్వర్గీయ మన్మోహన్ సింగ్ పార్లమెంట్లో చట్టం పాస్ చేసి ఉపాధి హామీ కూలి పథకాన్ని ప్రవేశపెట్టారని, నేడు మన ప్రజా ప్రభుత్వం కూలీలకు సంవత్సరానికి 12 వేలు చొప్పున నేడు మొదటి విడత 6 వేలు పంపిణీ చేశామని అన్నారు.సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామని, ప్రజలకు ఆసరాగా ఉండేందుకు నేడు నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామని భవిష్యత్తులో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా చర్యలు చేపడతామని అన్నారు.

కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి గుర్తించి గ్రామంలో గ్రామ సభ ద్వారా ఆమోదించుకొని 144 మంది రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 35 మంది, 32 నూతన రేషన్ కార్డుల, 107 మందికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులను ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని, అర్హులకు పథకాల వర్తింపు నిరంతరాయంగా కొనసాగుతుందని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ముదిగొండ మండల తహసీల్దార్ సునీత ఎలిజబెత్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం వేడుకలు..

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరం న్యూస్)

భారత రాజ్యాంగ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇల్లెందు ఎల్ఐసి ఆఫీస్ నందు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ప్రభాకర్ ఏజెంట్ మిత్రులు గమిడి



నరసింహారావు గుడ్ల శ్రీనివాసరావు గుర్రం ఏలియా ఏజెంట్ మిత్రులు పాల్గొని భారత రాజ్యాంగ పరిరక్షణ కి దేశ అభివృద్ధికి ఎల్ఐసి ఎంతో ప్రముఖ పాత్ర పోషిస్తుందని బ్రాంచ్ మేనేజర్ ప్రభాకర్ ఏజెంట్లు మిత్రులు పేర్కొన్నారు.

## మంచుకొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 6 (అక్షరంన్యూస్) రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో చేపడు తున్న మంచు కొండ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా గ్రామం వద్ద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి, స్థానిక రైతులతో మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. కొత్త పనులను చేపట్టి ప్రతి ఎకరానికి సాగునీరు సరఫరా చేసే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రైతులు సహాకారం ఇచ్చి పైప్ లైన్ వేయడానికి ఎంత త్వరగా ముందుకు వస్తే రాబోయే వానా కాలం పంట సీజన్ నుంచి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## భద్రాచలం రెడ్ క్రాస్ ప్రతినిధులను ప్రశంసించిన ఐటిడిఎ పీఓ రాహుల్ ఐఎఎస్



భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 26 (అక్షరంన్యూస్) ఈరోజు 76 వ. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ విశిష్ట సేవలందించచిన వారికి ఇచ్చే అత్యున్నత ప్రశంసా పత్రం, భద్రాచలం రెడ్ క్రాస్ ప్రతినిధులు, రెడ్ క్రాస్ డిస్ట్రిక్టు కన్వీనర్, గవర్నర్ అవార్డు గ్రహీత, సేవ తత్పరులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ . ఎస్ .ఎల్ కాంతారావుకి , స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎల్ ఎన్ . యేగి సూర్య నారాయణ మరియు ఆప్తమాలజిస్ట్ డా. సంజీవరావులకు రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, మారుతి నర్సింగ్ కాలేజీ మరియు వాసవీ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో నిరుపేదలైన భద్రాచలం డివిజన్ ప్రజలకు ఉచితంగా తొమ్మిదొందల కంటి ఆపరేషన్స్ వారికి రవాణా సదుపాయం, కళ్ళజోళ్ళు పంపిణీ చేసినందుకు గాను ఈ అత్యుత్తమ ప్రశంశా పత్రాన్ని ఐటిడిఎ పీఓ రాహుల్ ఐఎఎస్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా డా. కాంతారావు మాట్లాడుతూ, ఇటువంటి నిరుపేదలకు కంటి చూపు మెరుగు పరచినందుకు రెడ్ క్రాస్ సంస్థకు చాలా గర్వకారణంగా ఉంది, అదే స్ఫూర్తితో మరియొక వంద మందికి ఉచిత కంటి ఆపరేషన్స్ చేయటానికి ఏర్పాటు జరుతున్నాయని, ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు విశేష కృషి సల్పిన భద్రాద్రి ప్రముఖులకు, నర్సింగ్ సిబ్బందికి, రెడ్ క్రాస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసారు.

## రెపరెపలాడిన జాతీయ పతాకం ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



ఓదెల /పెద్దపల్లి జనవరి 26(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బి యాకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి తిరుపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డాక్టర్ సాయబేజి ఖాన్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఏవో భాస్కర్ ఐకెపి భవన్ లో జెండా ఆవిష్కరించిన ఏపీఎం లతామంగేశ్వరి సింగిల్ విండో కార్యాలయంలో జాతీయ పథకాన ఆవిష్కరించిన చైర్మన్ సుమన్ రెడ్డి పోలీస్ స్టేషన్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ఎస్సై జి రమేష్ అదేవిధంగా వివిధ గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అదేవిధంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుంచి అమల్లోకి వచ్చిందని,ఈ సందర్భంగా దేశంలో కుల,మతాలకు అతీతంగా అందరు జరుపుకునే జాతీయ పండగగా పేర్కొన్నారు.స్వతంత్ర సమరయోదుల త్యాగాలను,అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కృషిని,భారత రాజ్యాంగ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి



ం ్ ం గ ా ం డ ి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 వసంతాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మణికొండ కెపిఆర్ కాలనీలో జాతీయ జెండా ను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నవ జ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో మణికొండలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవ జ్యోతి యువజన సంఘం చైర్మన్ సాయి రెడ్డి, అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిత్య టాలెంట్ స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలో గల ఆదిత్య టాలెంట్ స్కూల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ వి. నిరంజన్, పాఠశాల కరస్పాండెంట్ ఎస్ జై ప్రకాష్ లు, డైరెక్టర్లు అనిత రామకృష్ణ, సూర్యనారాయణ, ప్రిన్సిపల్ ఏ కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు పెప్సీ అంజయ్య, సరికొండ వెంకటేష్, కళ్లెం అంజయ్య, కొంపల్లి జగదీష్ తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, నాయకులు మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, సాలెం నర్సింగ్ గౌడ్, బి రాజు కుమార్ యాదవ్, డాక్టర్ కృష్ణ, తిరుమల వెంకటేష్ గౌడ్, సి నారాయణ, కార్మిక సంఘాల నాయకులు జి కురుమయ్య, జిఎం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ కె.మహిధర్‌కు జిల్లా కలెక్టరు ప్రశంసంశ ...



భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ,జనవరి 26 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం నిర్వహించిన సిఎం కప్ రాష్ట్ర అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు రాష్ట్ర పోటిలలో 30 పతకాలు సాదించి ఓవరాల్ చంపియన్షిప్ గెలుపొందిన సందర్భంగా భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ ను రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టరు జితేశ్ వ పాటిల్ ప్రశంస పత్రం ప్రధానం చేసి అభినందించారు .ఈ సందర్భముగా జాతియ పోటిలలో సిల్వర్ మెడల్ గలుపొందిన శ్రీ తేజ ను అథ్లెటిక్ కోచ్ నాగేందర్ లను జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి .యుగంధరరెడ్డి ,వైస్ ప్రెశిడెంట్ ఈ.మొగిలి ,సెక్రటరి రాజెందర్ ప్రసాద్ జాయంట్ సెక్రటరి మట్టపర్తి రమేశ్ కోశాధికారి పి .కాసిహుస్సన్ ,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్యక్చులు జి .రాదా కృష్ణ ,వైస్ ప్రెశిడెంట్ ఎం.నరేష్ ,జాయంట్ సెక్రటరిలు గిరి ప్రసాద ,మల్లికార్జున్ కోశాధికారి బి.హనుమంత రావు అభినందించారు .

## మహాత్మా గాంధీ పార్క్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ రోడ్ నెంబర్ 25 లో మహాత్మా గాంధీ పార్క్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ఆలస్యం నవీన్ కుమార్, బిట్లు పద్మారావు, శ్రీకాంత్ స్వామిలను సన్మానించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ పార్క్ అభివృద్ధికి కృషి చేసిన కేఎస్ రెడ్డి, ఎన్ వి రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రజని వాసుదేవరావు, ప్రదీప్ కుమార్, ఆకుల నరేష్, ఆనంద్, ప్రకాష్ లను సన్మానించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానికులు తరలివచ్చారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



వరంగల్ జిల్లా /క్రైమ్ / కమిషనరేట్ /అక్షరం న్యూస్ :76వ గణతంత్ర దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం భవనం ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ అధికారులు, సాయుధ పోలీసులు ఇతర పోలీస్ సిబ్బంది జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలపడంతో పాటు చిన్నారులకు స్వీట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

## జంగం లక్ష్మణ్ రావు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఐ ఎమ్ డి) కు, ప్రశంచా పత్రాన్ని...అదనపు కలెక్టర్ డా శ్రీజా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య లు సహకారంతో అందజేసిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 26 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మధిర నియోజకవర్గంలోని మహిళల జీవనోపాదుల పెంపుదల, యువతకు ఉపాధికాల్పానే ద్యేంగా ఏర్పాటు చేసిన ఆయన కలల పైలెట్ ప్రాజెక్ట్ ఐన ఇందిరా మహిళా డె యి రీ కోసం గత కొన్ని సంవత్సరాలు నిరంతరం కృషి చేస్తున్నందుకు గాను జంగం లక్ష్మణ్ రావు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఐ ఎమ్ డి) కు, ప్రశంచా పత్రాన్ని అదనపు కలెక్టర్ డా శ్రీజా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్ సన్యాసయ్య లు సహకారంతో

జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేశారు.అలాగే ఎర్రుపాలెం మండలం లో పాలసీతళికరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం లో కృషి చేసిన ఏపి ఎమ్ కొట్టె వెంకటేశ్వర్లు కి కూడా తగిన గుర్తింపునిస్తూ ప్రశంచా పత్రాన్ని అందజేశారు.. విరిద్దరూ జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...



భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, జనవరి 26 (అక్షరం న్యూస్) ప్రభుత్వం అందించనున్న 4 ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మండలంలోని భూపాలపట్నం గ్రామపంచాయతీలో ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకాల మంజూరు కాపీలను ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా, రైతులకు పెట్టుబడి సాయం గా రైతు భరోసా అందిస్తోందని.. తద్వారా ప్రతి పథకం సామాన్యులకు చేరువవుతుందని అన్నారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం సామాన్యుడి సంక్షేమ పథకాలు అందించలేకపోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంటే చూసి ఓర్వలేక రాద్ధాంతం చేస్తుందన్నారు. ప్రజలకు మేలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని, పదేళ్ల చేయడం చేతకాక ఇప్పుడు ఒరగబెడతామని బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయి, అసహనం తో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా భూపాలపట్నం పంచాయతీ లో నూతనంగా 40 రేషన్ కార్డులు, 64 మంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు, 19 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 41 మంది రైతులకు రైతు భరోసా మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భద్రాచలం ఆర్ డీ ఓ దామోదర్ రావు, మండల ప్రత్యేక అధికారి ఏ డీ ఏ బీ తాతారావు, తహశీల్దార్ నరేష్ ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర రావు , డీ టీ సమ్మయ్య, కే బాలకృష్ణ, ఏ ఓ వెంకటేశ్వర్లు, ఏపిఓ వీరభద్రస్వామి కార్యదర్శులు, తదితరుల పాల్గొన్నారు.

## వి ఆర్ ఫర్ సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : భారత రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని గణతంత్ర వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్ట్ అందే లక్ష్మణరావు అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని అలకాపురి రోడ్ నెంబర్ 4 లో స్వామి వివేకానంద పార్కులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మణరావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వయోజన స్నేహ బృందం సభ్యులు గంగాధర్, సత్యకుమార్, నరసింహ స్వామి, రంగనాయకులు, సింగం శ్రీనివాస్, రమణ రెడ్డి, జితేందర్, సుధాకర్, విజయ్ కుమార్, రాజిరెడ్డి, బీ.ఆర్ రెడ్డి, రాము, ప్రమోద్ శర్మ, కృష్ణా, బోడ్డు శ్రీధర్, నరోత్తం సింగ్, తబ్రెజ్ ఉసేన్, మోహన్, నిర్మల్ చంద్ గొలెచా తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



కరీంనగర్/చిగురుమామిడి/ జనవరి26(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల వ్యాప్తంగా76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహశీల్దార్ రమేష్,ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవరణంలో ఎంపిడీవో మధుసూదన్, పోలీస్ స్టేషన్ ఆవరణంలో సబ్ ఇన్స్పెక్టర్ బండి.రాజేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, ఉదయలక్ష్మి మండల సమైక్య కార్యాలయం ఆవరణంలో ఏపిఎం మట్టెల సంపత్,బిజెపి పార్టీ కార్యాలయం ఆవరణంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ , ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, జాతీయ పతాకావిష్కరణ చేశారు. అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తాం

- గునుకులపల్లెలో 4పథకాలను ప్రారంభించిన అధికారులు
- అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మి కిరణ్





కరీంనగర్/చిగురు మామిడి/ జనవరి 26 (అక్షరం న్యూస్)

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని అదనపు కలెక్టర్ లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్ లు అన్నారు. చిగురుమామిడి మండలంలోని గురుకుల పల్లె గ్రామంలో ఆదివారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డు లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పంపిణీ కార్యక్రమం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, జిల్లా అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. రైతు భరోసా,ఆత్మీయ భరోసా పథకం,ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీనీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని వారు తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని వారు స్పష్టం చేశారు. గునుకులపల్లి గ్రామాన్ని ప్రభుత్వం మోడల్ గ్రామంగా ఎంపిక చేయడం సంతోషించదగ్గ విషయమని, గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారు తెలిపారు.ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు. తమ గ్రామాన్నిమోడల్ గ్రామంగా ఎంపిక చేసినందుకు మంత్రి పొన్న ప్రభాకర్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.ఒక్కో పథకంలో ఐదుగురు చొప్పున లబ్ధిదారులకుపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాలరావు,తహసీల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీఓ మధుసూదన్, మండల పంచాయతీ అధికారి బండ రాజశేఖర్ రెడ్డి, ఏపీఎం మట్టల సంపత్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కూన బాలయ్య, చింత పూల నరేందర్,చిట్యాల బాల్ రెడ్డి,అందేమేకల పరుశురాములు, కూన మహేందర్,మహమ్మద్ షాబుద్దీన్,అందే సురేష్, శ్రీమూర్తి రమేష్,ఎనగందుల లక్ష్మణ్,గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,వివిధ శాఖల అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించిన ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / జనవరి 26 / అక్షరం న్యూస్ :- దమ్మపేట మండల కేంద్రంలోని ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ప్రెస్ క్లబ్ చైర్మన్ షేక్ దస్తగీర్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలు మువ్వన్నెల జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రెస్క్లబ్ ఏర్పాటు చేసి సంవత్సర కాలం పూర్తవడం, గణతంత్ర వేడుకలు ఒకేసారి రావడంతో ప్రెస్ క్లబ్ వార్షికోత్సవం మరియు గణతంత్ర వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందకరమైన విషయమని చైర్మన్ దస్తగీర్ ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు , అధికారులకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విషయం గురించి చైర్మన్ దస్తగీర్ మాట్లాడుతూ ప్రజా ప్రస్ క్లబ్ ఆవిర్భావంలోనే ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు చేపట్టామని, మండల వ్యాప్తంగా ఉచిత వైద్య కార్యక్రమాన్ని చేపట్టామని రారున్న రోజులలో ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించడమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బూత్ కమిటీ చైర్మన్ కక్కిరాల రమేష్ , కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, చిన్న శెట్టి చిట్టిబాబు, ప్రజాప్రెస్ క్లబ్ సభ్యులు బజ్జూరి శ్రీనివాసరావు, ఉపేంద్ర, ఖాసీం, పరిటాల రాము, రంజిత్ నాయుడు, వసీం, సాలార్, ముక్తేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర వేడుకలు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / జనవరి 26 / అక్షరం న్యూస్

మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు బోలో స్వతంత్ర భారత్ కి జై అని మారుమోగాయి. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం, మండల రెవెన్యూ , మండల ప్రజా పరిషత్ కార్యాలయం మరియు విద్యా పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సునీత ఆధ్వర్యంలో వినూత్న రీతిలో గతంలో ఎన్నడూ జరిగినటువంటి విధంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను ఏకతాటిపై తీసుకొచ్చి గణతంత్ర వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, అంతేకాకుండా గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని జరిపిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## దమ్మపేట మండలం పార్కల గండి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడినకు ప్రశంసా పత్రము.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / జనవరి 26/ అక్షరం న్యూస్ :- మండలంలోని ఆశ్రమ పాఠశాలలో అత్యంత విజయాలకు కారకులైన ప్రస్తుత పార్కులు గండి ప్రధానోపాధ్యాయుడు రవికి జిల్లా ఐటీడీఏ పీవో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తాను సాధించిన ఈ ఘనత తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులకు దక్కుతుందని ఈ ప్రశంసా పత్రానికి తన తోటి ఉన్న ఉపాధ్యాయ కూడా కారణం అని ఈ ప్రశంసా పత్రాన్ని పిఓ చేతుల మీదుగా అందుకోవడం చాలా ఆనందకరంగా ఉందని ఆయన తెలిపారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన మున్నూరు కాపు సంఘం...



పెద్దపెల్లి జిల్లా /ముత్తారం /జనవరి 26 (అక్షరం న్యూస్): ముత్తారం మండల కేంద్రంలో ఆదివారం రోజున మున్నూరు కాపు సంగం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో ముత్తారం మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్ల సమ్మయ్య జెండా ఆవిష్కరణ చేసి అరటిపండ్ల పంపిణీ చేశారు. పసిగంటి శంకర్, రాగుల రవి,రాగుల రాజేశం, చల్ల సంపత్, నిమ్మతి రాజేందర్, మేడి కుమార్, అనంతుల రజనీకాంత్, శీలం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



పెద్దపల్లి జిల్లా/ ముత్తారం/జనవరి 26( అక్షరం న్యూస్):

ముత్తారం మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ పి .సుమన్ తన ఆఫీసు సిబ్బంది తో పాటు పోలీసు సిబ్బంది విద్యార్థులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 26 తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మన దేశంలో అమలు జరుపుకున్న కారణంగా జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ప్రపంచ దేశాల అన్నింటిలోకెల్లా మన భారతదేశ రాజ్యాంగం అతి పెద్దదని తెలిపారు . మన దేశంలో భిన్నమైన భాషలు సాంస్కృతి సాంప్రదాయాలు వేశాధారణలు ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం గోచరించడానికి బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి దానికి కారణం అన్నారు . జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు . ముత్తారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్ వారి సిబ్బందితో కలిసి జెండా ఆవిష్కరణ చేయగా, ముత్తారం మండలం పోలీస్ స్టేషన్ లో ఎస్సై గోపతి నరేష్ వారి సిబ్బందితో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా ఎస్సై గోపతి నరేష్ మాట్లాడుతూ హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రైస్తవులకు బైబిల్ పవిత్ర గ్రంథాలు కాగా సర్వ మతాలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పవిత్ర గ్రంథంలా నిలిచింది అని ఆయన అన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎస్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 26/అక్షరం న్యూస్ –

76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు. మన వంతు భాద్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, జిల్లా కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్ మరియు ఆర్ఐలు, సీఐలు,ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లిజిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ మరియు ఓఎస్డి కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హేమచంద్రపురం నందుగల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు మరియు ఓఎస్డి కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్షరం తెలుగు దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ





వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / జనవరి 26 /అక్షరం న్యూస్ –

అక్షరం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ చేతుల మీదుగా ఆదివారం వరంగల్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అక్షరం న్యూస్ ఎడిటర్ మరియు ఛైర్మెన్ యాకూబ్ పాషా తో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ అక్షరం తెలుగు దిన పత్రిక నిజాలను నిర్భయంగా రాస్తు ప్రజా సమస్యలను అధికారుల, నాయకుల దృష్టికి తెస్తు ప్రజా సమస్యల పరిష్కరమే ప్రథమ లక్ష్యంగా ముందుకు వెళుతు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాభిమానాన్ని పొందిందని ఇలానే మునుముందు మరింతగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలువాలని ఆకాంషించారు . ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి మరియు వరంగల్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయ్యూబ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు నవీందాస్ మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్ భాషా, మాజీ కౌన్సిలర్ యాకుబ్ పాషా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెడద వీరన్న, మోహిన్ కిన్నెర రవి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎల్ బి నగర్ లో జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయూబ్



వరంగల్ జిల్లా /వరంగల్ టౌన్ / జనవరి 26/అక్షరం న్యూస్ – వరంగల్ ఎల్ బి నగర్ లోని సీ కే ఏం కాలేజీ ముందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి మరియు వరంగల్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయ్యూబ్ , ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొట్ల ప్రసాద్ గిన్నారం రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జన్మ ఆదాము, జన్ను ప్రమీల క్యాతం శీను, నగర కార్యదర్శి సునీత, దినేష్ తాజమూర్ ఖాన్ రిజ్వాన్ , బోట్ల నితిన్, మహిళా అధ్యక్షురాలు పూర్ణ, బర్ల రజిత, విజయ్, దాసరి రాజశేఖర్, వినోద, పద్మ, తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తాయి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



ఒక్క పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదు : ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.

భద్రాద్రి కొత్తగూడెం / ఇల్లందు /జనవరి 26/అక్షరం న్యూస్ – అర్హులందరూ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల అమలులో భాగంగా ఆదివారం ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామం లో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్త సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.లిఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ ఉద్దేశంతో అయితే ప్రజా పాలన అందిస్తున్నారో, ఆ కోరిక నెరవేరాలని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని అన్నారు. ఏ ఒక్క పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశం తో పలుమార్లు లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీ కోసం, మీ సంక్షేమం కోసమే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పారదర్శకంగా ఎవ్వరి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు.అనంతరం నూతనంగా ప్రారంభించిన సంక్షేమ పథకాలకు సంబంధించిన ఎంపిక పత్రాలను లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు శాసనసభ్యులు కోరం కనకయ్య అందజేశారు.ఇల్లందు డిఎస్పిచంద్రభాను ,టేకులపల్లి తాసిల్దార్ నాగభవాని , మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్ సంబంధితా అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం

- భిన్నత్వంలో ఏకత్వం సాధించుకునేందుకే రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం
- దేశంకోసం ప్రాణాలర్పించిన యోధుల వారసులు కమ్యూనిస్టులే
- లౌకిక వ్యవస్థను కాలరాస్తున్న మోడీ సర్కారుపై ఉద్యమిద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దినంగా గణతంత్ర దినోత్సవం.



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 26/అక్షరం న్యూస్ – స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అర్ధవంతం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించుకునేందుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆటో, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, పార్టీ కార్యాలయంతోపాటు వివిధ బస్తీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజా స్వామిక గణతంత్ర దేశంగా అవతరించిన భారత దేశాన్ని పరిరక్షించుకోవడంతోపాటు మన గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకునే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఈ రాజ్యాంగాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలను రోజురోజుకు దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కృషి వల్లే ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వానికి ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని, దేశం ఏటేటా అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా కృషి చేయాల్సిన పాలకులు అందుకు భిన్నంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్దంచి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నప్పటికీ ఆ స్వాతంత్ర్య ఫలాలు పేదల దరి చేరలేదన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, స్వాతంత్ర్య భారతంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడటానికి పాలకుల ప్రజావ్యతిరేక విధానాలే కారణమన్నారు. ఈ పరిస్థితులను అదిగమించేందుకు ప్రజలు చైత్యవంతులై రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కౌన్సిలర్లు ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, పోగుల కోటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, యాంద్ర మహేష్, నేరెళ్ల రమేష్, కృష్ణ, ధనలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, రామకృష్ణ, ఇర్ఫాన్, జహీర్, అస్మత్, జోసెఫ్, రాకేష్, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ముంగి జైపాల్ రెడ్డి శివారెడ్డి

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 26/ అక్షరం న్యూస్ : స్వాతంత్ర సంగ్రామంలో సాధించిన స్వాతంత్ర భారతంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభ సందర్భంగా పురస్కరించుకొని గణతంత్ర వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ జి శివారెడ్డిలు అన్నారు. ఆదివారం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ఐదవ వార్డులో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజీవ్ గురుకల్ప కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం కోసం పోరాడి స్వతంత్ర భారతాన్ని సాధించుకోవడం గొప్ప విషయమని అన్నారు. తిరిగి రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకురావడం సంతోషకర విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయబాబు, కౌన్సిలర్లు దుర్గేష్ యాదవ్, ఆదిత్య రెడ్డి, గ్రామ పెద్దలు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609